

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 117 మంగళవారం 25 - 08 - 2026 పేజిలు : 08 వెల : 4

## భారత ఈవీఎంలకు ఇంటర్నెట్, బ్లూటూత్, వైఫై కనెక్టివిటీ లేదు



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానం
- సరైన అవగాహనతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 24 :**
భారత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల(ఈవీఎం) గురించి భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఈవీఎంలను ప్రభుత్వ రంగ సంస్థలే తయారు చేస్తాయని, వీటికి ఇంటర్నెట్, బ్లూటూత్, వైఫై కనెక్టివిటీ లాంటి సదుపాయాలు ఏవీ ఉండవని స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన రెండు రోజుల పర్యటనలో భాగంగా, సోమవారం లఖ్‌నవూలోని చారిత్రాత్మక కాల్విన్ తాలూక్‌దార్ కాలేజీ విద్యార్థులతో - మిగతా 2 లో

## హైదరాబాద్ నుంచి ఏపీకి అక్రమంగా చికెన్ వ్యర్థాల తరలింపు

- 100 టన్నులు సీజ్
- చికెన్ వ్యర్థాల తరలింపును అడ్డుకున్న అధికారులు
- ఏపీలోని చేపల చెరువులకు చికెన్ వ్యర్థాల తరలింపు
- పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సైబరాబాద్ పోలీసులు



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 24 :**
హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాను అధికారులు అడ్డుకున్నారు. ఏపీలోని చేపల చెరువులకు దాణాగా వేసేందుకు అక్రమ మార్గంలో తరలిస్తున్న దాదాపు 100 టన్నుల మాంసపు వ్యర్థాలను సైబరాబాద్ పోలీసులు, వెటర్నరీ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో సీజ్ చేశారు.నగరంలోని వివిధ కోళ్ల దుకాణాలు, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి వెలువడే వ్యర్థాలను కొందరు అక్రమార్కులు సేకరించి, లారీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని చేపల చెరువులకు తరలిస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన - మిగతా 2 లో

## పుణేలో పెళ్లికి సిద్ధమైన ఇద్దరు మహిళా పోలీసులు

- కుటుంబ సభ్యుల అభ్యంతరం!
- వివాహం చేసుకునేందుకు సిద్ధమైన ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు
- ఆగస్టు 30న అలండిలో వేడుకకు ప్లాన్.. సెలవు కోసం దరఖాస్తు
- సంబంధాన్ని వ్యతిరేకిస్తున్న ఓ కుటుంబం.. పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- ఇది వారి వ్యక్తిగత విషయమని, తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన అధికారులు
- ఒకరు లింగమార్పిడి చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడి



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 24 :**
పుణె సమీపంలోని పింప్రి-చించ్‌వాడ్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు - మిగతా 2 లో

## ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే పాక్ సైన్యం సంబరాలు

- పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్.. 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు
- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై జేయూఐఎఫ్ నేత ఫజ్లుర్ రెహ్మాన్ ఆగ్రహం
- 1971 యుద్ధ ఓటమిని ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితులపై హెచ్చరిక
- నిరంతర అణచివేత కొత్త భౌగోళిక సరిహద్దులకు దారితీస్తుందని వ్యాఖ్య
- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే సైన్యం సంబరాలు చేసుకోవడం సరికాదన్న మౌలానా



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 24 :**
పాకిస్థాన్ సైన్యంపై ఆ దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జమియత్ ఉలేమా-ఎ-ఇస్లాం (జేయూఐ-ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్, - మిగతా 2 లో

## కేంద్రం తనను అడ్డుకున్నా తన లక్ష్యాన్ని అడ్డుకోలేరు

- తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంపై కేంద్రంపై మండిపడ్డ రేవంత్
- కేంద్రం తనను అడ్డుకున్నా, తన లక్ష్యాన్ని అడ్డుకోలేరని వ్యాఖ్య



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 24 :**
తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. కేంద్రం తనను అడ్డుకున్నా, తన లక్ష్యాన్ని మాత్రం అడ్డుకోలేరని అన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తామన్నారు. తన విదేశీ పర్యటనలో ఎలాంటి గోప్యతా లేదని, మొత్తం షెడ్యూల్‌ను విదేశాంగశాఖ ముందుం చామన్నారు. లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్రం, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.తెలంగాణ ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడమనేది 4 కోట్ల ప్రజలకు జరిగిన అవమానమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని - మిగతా 2 లో



## కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన

- పార్టీలో ఎవరైనా నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం
- సీఎంపై కుమార్తె వ్యాఖ్యలతో కొండా సురేఖకు షోకాజ్ నోటీసు
- కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమంటూ మంత్రి ఇచ్చిన వివరణ

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 24 :**
తెలంగాణ మంత్రి కొండా సురేఖకు పార్టీ క్రమశిక్షణా సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసిన ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై తాను బహిర ంగంగా వ్యాఖ్యానించబోనని, క్రమ శిక్షణా సంఘమే - మిగతా 2 లో

## హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష



- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం బీజేపీ నేత రాంచందర్ రావు దీక్ష
- రూ. 15,000 కోట్ల బకాయిలతో 40 లక్షల విద్యార్థులకు నష్టమని ఆరోపణ
- రాంచందర్ రావుది రాజకీయ డ్రామా అని కొట్టిపారేసిన మంత్రి పొన్నం

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 24 :**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం హైదరాబాద్‌లో 48 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో - మిగతా 2 లో



## మాజీ మంత్రి కారుమూరికి 14 రోజుల రిమాండ్

- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మద్యం రవాణా కేసులో కారుమూరికి జ్యుడిషియల్ కస్టడీ
- 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు
- హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మద్యం రవాణా కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వైనం
- గత ప్రభుత్వ మద్యం విధానంలో అక్రమాలపై దర్యాప్తు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 24 :**
ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఆయన్ను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత - మిగతా 2 లో

## ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం



- ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ కాలువల ద్వారా రైతులకు నీటిని అందించామన్న నిమ్మల
- ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి
- కర్నూలు జిల్లాకు 10 గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయన్న మంత్రి

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 24 :**
ఎల్‌నినో ప్రతికూల ప్రభావం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలను ఆదుకునేందుకు హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ కాలువల ద్వారా సాగు, తాగునీటిని అందించామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రజలకు ఎటువంటి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.రైజింగ్ స్టార్‌గా - మిగతా 2 లో

## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రపంచ మార్కెట్లే లక్ష్యం
- దేశీయ పాప్‌కార్న్ విత్తనాలను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, సీఎం
- ఫుడ్ ప్రాసెసింగ్‌తో వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు
- ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీలను గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చేందుకు భారీ ప్రణాళిక
- నదుల అనుసంధానంతో నీటి భద్రత సాధిస్తామన్న చంద్రబాబు



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 24 :**
వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా విలువ జోడించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరు ద్ఘాటించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియతో ఉత్పత్తుల విలువ పెరిగి, రైతులకు ప్రయోజనం కలగడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లా ముసునూరు వద్ద ఏర్పాటు చేసిన 'గార్మే పాప్ కార్నికా' నాన్-జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శి ంచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "రైతులపై ఉన్న ప్రేమతో ఉపరాష్ట్రపతి - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఏలుబడి..

ఇరవై సంవత్సరాలు--నలుగురు అధ్యక్షులు--రెండు ట్రిలియన్ డాలర్లు. అఫ్ఘానిస్థాన్‌లో పరిస్థితిని మళ్ళీ మొదటికి తేవడానికి అమెరికా పెట్టిన ఖర్చు, పడిన శ్రమ ఇది. తాలిబాన్ పాలనకు ఐదేళ్ళు నిండిన సందర్భంలో మాధ్యమాలు గతాన్ని స్మరించుకున్నాయి. అఫ్ఘాన్‌లో మిగిలిన కొద్దిమంది అమెరికా సైనికులూ పెట్టాబేడా సర్దుకొని పోతూంటే, కాబూల్ వైపు దూసుకొస్తున్న తాలిబాన్ చేతిలో చావు ఖాయమని భయపడ్డవారంతా ప్రాణాలకు తెగించి విమానాల వెంట పరుగులు తీసిన ఆ దృశ్యాలు ఇప్పుడు మళ్ళీ తెరమీద కనిపించాయి. ఈ ఐదేళ్ళ తాలిబాన్ ఏలుబడిలో అఫ్ఘానిస్థాన్‌కు ఒరిగిందేమిటి, పోయిందేమిటన్న ప్రశ్నలను అటుంచితే, అప్పట్లో ఊహకు కూడా అందనిది-- తాలిబాన్‌తో భారత్ స్నేహం, పాకిస్థాన్‌తో దాని వైరం--ఇప్పుడు నిజమైంది. శత్రువుకు శత్రువు మిత్రుడవుతాడు. తాలిబాన్ తిరిగి కాబూల్‌ను వశం చేసుకున్న ఐదేళ్ళనాటి సందర్భాన్ని పురస్కరించుకొని, న్యూఢిల్లీలోని అఫ్ఘాన్ రాయబార కార్యాలయంలో నిర్వహించిన 'విజయదినోత్సవం'లో భారత్ పాల్గొంది. విదేశాంగశాఖలో పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఇరాన్ వ్యవహారాలను పర్యవేక్షించే జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారి ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఇస్లామిక్ ఎమిరేట్ ఆఫ్ అఫ్ఘానిస్థాన్ జెండా పక్కన నిలబడి, చార్జ్ డి ఎఫైర్స్‌గా వ్యవహరిస్తున్న నూర్ అహ్మద్ నూర్ ఈ సందర్భంగా ఉభయ దేశాల మధ్యా పెరిగిన సాన్నిహిత్యాన్ని ప్రశంసించారు, విభిన్నరంగాల్లో సహకారాన్ని ప్రస్తావించారు. అఫ్ఘానిస్థాన్ పక్షాన నిలిచినందుకు భారత్‌కు ధన్యవాదాలు చెబుతూ, అంతర్జాతీయ వేదికలపై మరింత మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో పాకిస్థాన్ పాలుపంచుకోకపోవడం సహజం. తాలిబాన్ పాలనను అధికారికంగా గుర్తించకుండానే భారతదేశం దానితో నెయ్యం నెరపుతోంది. రాయబార కార్యాలయం వెలుపలి జెండాకొయ్యమీద గత కాలపు ఇస్లామిక్ 'రిపబ్లిక్' ఆఫ్ అఫ్ఘానిస్థాన్ జెండా ఎగురుతూంటే, లోపల మాత్రం తాలిబాన్ తమ జెండాతో కార్యక్రమాలు నిర్వహించుకుంటోంది. గత ఏడాది అక్టోబర్‌లో అఫ్ఘాన్ విదేశాంగమంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ తన విలేకరుల సమావేశాన్ని నిర్వహించినప్పుడు కూడా ఈ రెండు జెండాలూ కనిపించాయి. ఆ సమావేశంలో ముత్తాఖీ భారత్‌ను పొగుడుతూ, పాకిస్థాన్‌ను చీల్చిచెండాడారు. తమ గడ్డమీద భారత వ్యతిరేక కార్యకలాపాలను అనుమతించబోమని హామీ ఇచ్చారు. భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తో ముత్తాఖీ భేటీ, ఇరువురి కరచాలనంతో అప్పటివరకూ ఉన్న సందేహాలన్నీ చెదిరిపోయాయి. తాలిబాన్ పునరాగమనం తరువాత భారత్--అఫ్ఘాన్ మధ్య జరిగిన అత్యున్నతస్థాయి సమావేశం అది. ఆ తరువాత, కాబూల్‌లో నామమాత్రంగా ఉన్న ఒక కార్యాలయం పూర్తిస్థాయి దౌత్యకార్యాలయంగా మారింది, అఫ్ఘాన్‌లో పలురంగాల్లో పెట్టుబడులకు భారత్ సిద్ధపడింది. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబాన్‌పై అక్కడక్కడ వివిధ గ్రూపులు అడపాదడపా దాడులు జరుపుతున్నప్పటికీ, గతంతో పోల్చితే, ఇప్పుడు ఆ దేశం పూర్తిగా తాలిబాన్ చేతుల్లోనే ఉంది. మహిళలు, విద్య, హక్కులు ఇత్యాది విషయాల్లో శాసనాల మాట ఎలా ఉన్నా, గతంతో పోల్చితే కాఠిన్యం తగ్గిందని అంటారు. తాలిబాన్ ప్రవేశానికి ముందువరకూ అఫ్ఘానిస్థాన్‌లోకి ప్రవహించిన విదేశీసాయం నిలిచిపోవడంతో దేశ ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. తాలిబాన్ గతపాలనలో పాకిస్థాన్‌కు కుడిభుజంగా ఉంటూ దాని నుంచి ఆర్థిక, ఆయుధ సాయం విస్తృతంగా పొందింది. పాక్ సైనిక, గూఢచర్య విభాగాల ఆదేశాలకు అనుగుణంగా భారత్ సహా చాలా దేశాలకు చేటు చేసింది. అమెరికా, దాని మిత్రదేశాల ప్రయోజనాలకు భంగం కలిగించనన్న హామీతో, పాకిస్థాన్ సాయంతో అది మళ్ళీ అఫ్ఘానిస్థాన్‌లో కాలూనింది. తన పొరుగు దేశం తాలిబాన్ వశం కాగానే ఇమ్రాన్‌ఖాన్ ఆనందంగా అల్లాకు కృతజ్ఞతలు తెలియచేశారు. కానీ, ఆ సంతోషం ఎక్కువకాలం నిలవలేదు. పాకిస్థాన్‌కు తాలిబాన్ బద్ధశత్రువై, ఉభయ దేశాల మధ్యా ప్రస్తుతం ప్రకటిత యుద్ధమే సాగుతోంది. అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారతదేశం తాలిబాన్‌కు దగ్గరైంది. ప్రస్తుతానికి పరిస్థితి అనుకూలంగా ఉన్నా, అమెరికా, పాకిస్థాన్ అనుభవాల దృష్ట్యా తాలిబాన్‌తో కాస్తంత ఎడం పాటిస్తూనే భారత్ తన ప్రయోజనాలను చక్కబెట్టుకోవాలి. మహిళలు, జాతి, మత మైనారిటీలపై అణచివేతకు స్వస్తిచెప్పి, ప్రజావ్యతిరేకత లేకుండా జాగ్రత్తపడితేనే అన్నిదేశాల సాయంతో, ఆమోదంతో తన ఆర్థిక వ్యవస్థ చక్కదిద్దుకోవడం తాలిబాన్‌కు సాధ్యపడుతుంది.

## ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

**మొదటిపేజీ తరువాయి -** నిలిచిన నారా లోకేశ్ నాయకత్వంలో డ్రోన్ హబ్‌తో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ ద్వారా త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. కర్నూలు జిల్లాకు రెండు విడతల్లో 10 గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయని, వచ్చే ఏడాది ఆలూరుకు మరొక గురుకులాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, బీసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. రాయలసీమ ప్రాజెక్టుల అంశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు చేసిన ఖర్చుపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త ఇళ్లు, పింఛన్లను అందజేస్తామని ప్రకటించారు.


## మాజీ మంత్రి కారుమూరికి 14 రోజుల రిమాండ్

**మొదటిపేజీ తరువాయి -** ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా విధానంలో చోటుచేసుకున్న అక్రమాలకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మద్యం రవాణా కేసులో విచారణ నిమిత్తం కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. విచారణ అనంతరం ఆదివారం రాత్రి ఆయన్ను అరెస్ట్ చేశారు. అరెస్టుకు ముందు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆ తర్వాత ఈడీ కార్యాలయానికి తరలించారు. సోమవారం ఉదయం కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కారుమూరికి 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం, పోలీసులు కారుమూరి నాగేశ్వరరావును చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. గత ఏపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం వ్యాపార కార్యకలాపాల్లో జరిగిన అవకతవకలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో కారుమూరి నాగేశ్వరరావును నిందితుడిగా పేర్కొన్నారు. ఆయన రిమాండ్‌తో ఈ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

## హైదరాబాద్ నుంచి ఏపీకి అక్రమంగా చికెన్ వ్యర్థాల తరలింపు

**మొదటిపేజీ తరువాయి -** సైబరాబాద్ పోలీసులు, పశువైద్య అధికారులు వాహనాలను తనిఖీ చేసి ఈ 100 టన్నుల వ్యర్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన చికెన్ వ్యర్థాలను మేతగా వేసి పెంచిన చేపలను వినియోగించడం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని అధికారులు హెచ్చరించారు. ఈ తరహా కలుషిత చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల పలు రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ అక్రమ రవాణాదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష



**మొదటిపేజీ తరువాయి -** పడిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, తద్వారా వారు ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఇదే విద్యార్థులు త్వరలో ప్రభుత్వాన్ని గద్దె దించుతారని ఆయన హెచ్చరించారు. విద్యార్థులపై రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణకు వచ్చి బకాయిలు విడుదల కోసం చొరవ చూపాలని సవాల్ విసిరారు.

### రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఈ డ్రామా: పొన్నం ప్రభాకర్

రాంచందర్ రావు దీక్షపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాంచందర్ రావు ఈ తరహా డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం తమ ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బ్యాంకుల ద్వారా అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అలాగే, సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను విడుదల చేస్తామని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలవుతోందా అని ఆయన ప్రశ్నించారు.


# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ

**మొదటిపేజీ తరువాయి -** ఏలూరు జిల్లాకు వచ్చి జన్యుమార్పిడి చేయని మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించారు. గార్మే పాప్ కార్న్ సంస్థ మన దేశీయ నేలపైనే రైతులతో కలిసి నాన్-జీఎంఓ విత్తనాలను ఉత్పత్తి చేయడం అభినందనీయం. నూజివీడు గడ్డపై పండిన ఈ పాప్‌కార్న్ దేశవిదేశాలకు ఎగుమతి కావడం గర్వకారణం" అని అన్నారు. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, దేశీయ పాప్‌కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉండటంపై గార్మె సంస్థను ఆయన ప్రశంసించారు. ఇప్పటివరకు పాప్‌కార్న్ కోసం బ్రెజిల్ వంటి దేశాలపై ఆధారపడ్డామని, ఇకపై ఆ సంపద మన దేశంలోనే ఉంటుందని తెలిపారు. "ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్రాండ్లుగా మారాలి. రైల్వే స్టేషన్లలోనూ వీటి కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. కొండపల్లి కొయ్యబొమ్మల వంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరాలి. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను పారిశ్రామికవేత్తలుగా చూస్తున్నాయి. పసుపు, మిరప, ఆక్వా ఉత్పత్తులకు విలువ జోడించి ఎగుమతి చేయడమే మా లక్ష్యం" అని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10 శాతం ఉత్పత్తులు మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయని, ఈ శాతాన్ని పెంచడం ద్వారా అధిక సంపదను ఆర్జించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, ముఖ్యంగా యువత ఈ రంగంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి వివరిస్తూ.. "రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా మార్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో సీమను అభివృద్ధి చేస్తాం. రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నీరందిస్తామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడామని గుర్తుచేశారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత భవిష్యత్తు మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి తెలిపారు. "గోదావరి-కృష్ణా, తుంగభద్ర, పెన్నా-కావేరీ నదుల అనుసంధానంతో 4 రాష్ట్రాల్లో నీటి సమస్యలు తీరతాయి. గంగ, మహానది, గోదావరి నదులను కూడా కలిపితే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. నీటి భద్రత సాధిస్తే దేశాభివృద్ధి అన్‌స్టాపబుల్" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# భారత ఈవీఎంలకు ఇంటర్నెట్, బ్లూటూత్, వైఫై కనెక్టివిటీ లేదు

**మొదటిపేజీ తరువాయి -** ముచ్చటించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల విశ్వసనీయం, యువ ఓటర్ల ప్రాధాన్యత గురించి వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రతకు సంబంధించి విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. "దేశంలో ఎన్నికల ప్రక్రియ కోసం ఉపయోగించే ఈవీఎంలను ప్రభుత్వ రంగ కంపెనీలే ఉత్పత్తి చేస్తాయి. వీటికి ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండదు. అలాగే బ్లూటూత్, వైఫై కనెక్షన్ లేదా ఇతర వైర్‌లెస్ టెక్నాలజీలతో అనుసంధానం ఉండదు" అని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా కాలంలో, విద్యార్థులు ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు, లేదా ఇతరులతో దాన్ని పంచుకునే ముందు, కచ్చితంగా దాని మూలాలను, ప్రామాణికతను సరిచూసుకోవాలని సీఈసీ సూచించారు. ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ 1979లో తాను విద్యార్థిగా ఉన్న రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తన జీవిత ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో తన పాఠశాల ఉపాధ్యాయులు ఎంతటి ముఖ్యమైన పాత్ర పోషించారో చెప్పారు. తాను అమెరికా వెళ్లడానికి సిద్ధమవుతున్న రోజులను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. తన తల్లి కోరిక, మాతృభూమిపై ఉన్న మక్కువ కారణంగా తాను భారతదేశంలో ఉండి ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత తాను సివిల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) కేరళ కేడర్‌లో చేరారని చెప్పారు. ప్రజాసేవలో భాగంగా తన ప్రయాణం చివరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ అయ్యేలా చేసిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశ ఎన్నికల ప్రక్రియ గురించి కూడా సీఈసీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్ల కోసం ఎన్నికలు నిర్వహించడం ఒక భారీ టాస్క్ అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగాలు రాత్రింబవళ్లు శ్రమిస్తారని ఆయన తెలిపారు. యువత ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను ప్రస్తావిస్తూ, 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జ్ఞానేశ్ కుమార్ కోరారు. ఎన్నికల సంఘం తన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఓటర్ల నమోదు కోసం వీలు కల్పిస్తోందని ఆయన వివరించారు. యువత కోసం ఓటర్లుగా మారడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను కూడా ఎన్నికల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. "దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు యువత అత్యంత కీలకమైన శక్తి. వారు అవగాహనతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది" అని అన్నారు.

## పుణేలో పెళ్లికి సిద్ధమైన ఇద్దరు మహిళా పోలీసులు



**మొదటిపేజీ తరువాయి -** నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు వివాహం చేసుకోవాలని తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆగస్టు 30న అలండిలో వేదమంత్రాల సాక్షిగా వివాహ వేడుక జరుపుకోవాలని నిశ్చయించుకున్న వీరు, ఈ మేరకు సెలవు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరిణామం పోలీసు శాఖలో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. వివరాల్లోకి వెళితే, 2018లో పింప్రి-చించ్‌వాడ్ కమిషనరేట్ ఏర్పాటైన తర్వాత ఈ ఇద్దరు మహిళలు కానిస్టేబుళ్లుగా విధుల్లో చేరారు. శిక్షణ పూర్తి చేసుకున్నప్పటి నుంచి వారు ఒకేచోట నివాసం ఉండేవారు. గత మూడేళ్లుగా ఒకే పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తుండటంతో వారి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. ఈ క్రమంలోనే వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న వారు, తమ పెళ్లి పత్రికను జతచేస్తూ సెలవు కోసం ఉన్నతాధికారులకు దరఖాస్తు సమర్పించారు. కాగా, వీరి సంబంధాన్ని ఒక కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సదరు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సిబ్బందిని నిలదీయగా, ఇది వారి వ్యక్తిగత విషయమని, దీనిపై చర్చించవద్దని సీనియర్ అధికారులు తోటి సిబ్బందికి సూచించారు. వివాహ వేడుకకు సమయం దగ్గర పడుతుండటంతో ఆ కుటుంబం ఉన్నతాధికారులను ఆశ్రయించి, పెళ్లిని అడ్డుకోవాలని కోరింది. దీనిపై స్పందించిన ఒక అధికారి, ఇద్దరు మేజర్లు ఇష్టపూర్వకంగా కలిసి జీవించడాన్ని చట్టపరంగా అడ్డుకోలేమని, అవసరమైతే వారికి కౌన్సెలింగ్ ఇప్పిస్తామని స్పష్టం చేశారు. భారతదేశంలో స్వలింగ సంపర్కం నేరం కానప్పటికీ, వీరి వివాహానికి చట్టబద్ధమైన గుర్తింపు లభించదు. అయితే, ఈ ఇద్దరిలో ఒకరు ప్రస్తుతం లింగమార్పిడి చికిత్స పొందుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, చట్టబద్ధంగా తమ వివాహాన్ని నమోదు చేసుకోవచ్చని వారు భావిస్తున్నారు.

## ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే పాక్ సైన్యం సంబరాలు



**మొదటిపేజీ తరువాయి -** ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుచేస్తూ, సైన్యం తీరును ఆయన తూర్పారబట్టారు. పెషావర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ, దేశంలో నిరంతర అణచివేత, రక్తపాతం కొనసాగితే నూతన భౌగోళిక సరిహద్దులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, సైన్యం ప్రగల్భాలు పలకడం ఎంతమాత్రం సరికాదని ఆయన మండిపడ్డారు. 1971 యుద్ధానికి ముందు నాటి ఆర్మీ చీఫ్ యాహ్యా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. "మేము శత్రువులతో పర్వతాల్లో, ఎడారుల్లో, వీధుల్లో పోరాడతాం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అని యాహ్యా ఖాన్ నాడు అన్నారని, కానీ చివరకు పాకిస్థాన్ సైన్యం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని రెహ్మాన్ ఎద్దేవా చేశారు. భారత్‌తో కేవలం 13 రోజుల పాటు జరిగిన ఆ యుద్ధం ఫలితంగానే బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, 1971 డిసెంబర్ 16న సుమారు 93,000 మంది పాకిస్థాన్ సైనికులు భారత దళాల ఎదుట లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. నాటి పరిస్థితులకు, నేటికీ పెద్దగా వ్యత్యాసం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సైన్యం సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని ఫజ్లుర్ రెహ్మాన్ అభిప్రాయపడ్డారు.

# కేంద్రం తనను అడ్డుకున్నా, తన లక్ష్యాన్ని అడ్డుకోలేరు

**మొదటిపేజీ తరువాయి -** అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. ప్రధాని మోదీ ఇప్పటికే ఎన్నో దేశాల్లో పర్యటించారని, ఆయన సొంత రాష్ట్ర సీఎం కూడా ఎన్నో దేశాల్లో పర్యటించారన్నారని రేవంత్ రెడ్డి అన్నారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి తమకు ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు ఎన్నో సంస్థలు ఆసక్తి చూపించాయని వివరించారు. మన యూనివర్సిటీలతో ఒప్పందానికి విదేశీ వర్సిటీలు ఆసక్తి చూపాయన్నారు. ప్రఖ్యాత వర్సిటీలతో ఎంవోయూలు చేసుకునేందుకే తాను అమెరికా పర్యటన తలపెట్టినట్లుగా వివరించారు. విదేశీ వర్సిటీలు మన వద్దకు వస్తే, మన విద్యార్థులు అక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉండదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్ రాష్ట్రానికే రావాలని చూస్తున్నారన్నారని ఆరోపించారు. తన పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతామన్నారు. యూకే, యూఎస్ పర్యటనకు ఒకే తరహా వివరాలిచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చి, అమెరికా పర్యటనను మాత్రం ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రాజకీయ కారణంతోనే అనుమతి ఇవ్వటం లేదని విదేశాంగశాఖ బదులిచ్చిందన్నారు. అసలు రాజకీయ కారణం అంటే ఏమిటి అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను తెలంగాణ సీఎం, కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావటమే రాజకీయ కారణమా అని ప్రశ్నించారు. "వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారు. పెట్టుబడుల కోసం గుజరాత్ సీఎం అమెరికాలో 8 రోజులు పర్యటించారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి, తెలంగాణ సీఎంను ఎందుకు అడ్డుకున్నారు. తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని కేంద్రం, మోదీ పదేపదే ప్రదర్శిస్తోంది. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకునేందుకు కుట్ర చేశారు. నన్ను అడ్డుకోవటం, గుజరాత్ ఆధిపత్యానికి నిదర్శనం. రాజకీయ వివక్షతో తెలంగాణను మోదీ అడ్డుకుంటున్నారు. కేంద్రం వైఖరిపై రాష్ట్ర బీజేపీ నేతలు నోరెత్తకపోవటం మరింత అవమానం. కేంద్రంలో ఉన్న కొందరు బీజేపీ నేతలు తన అధికార పర్యటనపై అవాస్తవాలు చెప్పి కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. విదేశీ పర్యటనకు దరఖాస్తు చేసినప్పుడు అన్ని విషయాలు స్పష్టంగా పేర్కొన్నామన్నారు. అమెరికాలో ప్రఖ్యాత వర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని చెప్పామన్నారు. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నామని విదేశాంగ శాఖ బదులిచ్చిందని తెలిపారు.

## కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన



**మొదటిపేజీ తరువాయి -** దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుగొండలో నిర్వహించిన మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలో ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న టీపీసీసీ క్రమశిక్షణా సంఘం, వివరణ కోరుతూ మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. షోకాజ్ నోటీసుకు మంత్రి కొండా సురేఖ ఇప్పటికే లిఖితపూర్వక సమాధానం సమర్పించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని, ఆ అంశానికి తనను బాధ్యురాలిని చేయవద్దని వివరణలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎవరూ అతీతులు కారని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## మాట తప్పారంటూ కేంద్రంపై సీజేపీ ఆగ్రహం

### సెప్టెంబర్ 5న భారీ నిరసన



కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరోసారి ఆందోళన బాట పట్టాలని నిర్ణయించింది. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ, సెప్టెంబర్ 5న ఢిల్లీలో శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నీట్ పరీక్షల నేపథ్యంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలు, పోలీసుల వేధింపులకు గురైన బాధితులతో కలిసి ఈ ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించింది. ఈ నిరసన ర్యాలీ సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుండి ఢిల్లీలోని నూతన పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు కొనసాగనుంది. జూలై 25న ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని తాము దేశవ్యాప్త నిరసనలను విరమించుకున్నామని, అయితే ఇప్పుడు ప్రభుత్వం మాట తప్పిందని సీజేపీ ఆరోపించింది. ఇది యువతను, బాధితుల కుటుంబాలను వంచించడమేనని పార్టీ తన ప్రకటనలో పేర్కొంది. తమ సహనాన్ని బలహీనతగా భావించవద్దని, ప్రభుత్వ వైఖరి కారణంగానే తాము మళ్లీ రోడ్డెక్కాల్సి వస్తోందని హెచ్చరించింది. ఆగస్టు 18న సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వలేదని సీజేపీ గుర్తుచేసింది. దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ల జాబితాను అందిస్తే, వాటిని రద్దు చేసే అంశాన్ని పరిశీలిస్తామని కోర్టు పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాలేదని తెలిపింది. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి లిఖితపూర్వక హామీ అందలేదని వివరించింది. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు శాంతియుతంగా, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీజేపీ విజ్ఞప్తి చేసింది. "ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి" అనేదే తమ ప్రధాన డిమాండ్ అని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

## సర్ కార్యక్రమంపై భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులతో సమావేశం





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 24 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్ కార్యక్రమంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మాట్లాడుతూ సర్ కార్యక్రమం-2 భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్, హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, జనని అనిత భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు సంబంధించిన బి ఎల్ ఎ, ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ కార్యక్రమానికి సంబంధించి పలు సూచనలు, సలహాలు అందిస్తూ, ఈ నెల 27వ తేదీలోపు ప్రతి బూత్‌కు వెళ్లి ఓటర్లను పర్యవేక్షిస్తూ, అవసరమైన వివరాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ బి ఎల్ ఎ, లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జీఓ 97 ను రద్దు చేయాలి

### మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్




**భద్రాద్రి జిల్లా ఆగస్టు 24 (వార్త వేకువ) :** అశ్వాపురం మండలంలో కాల్వ బజార్ నందు విలేకరులతో మాల జన సమితి నాయకులు,మాట్లాడుతూ,తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యను,విలీనం చేసే అంశంపై,ప్రభుత్వం, పునరాలోచించాలని మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ కోరారు.పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు తక్కువ సమయంలో సాంకేతిక నైపుణ్యాలు పొందడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించి త్వరగా జీవితంలో స్థిరపడే అవకాశం ఉందన్నారు. అలాగే డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు, వారి విద్యా మరియు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని జీవో 97ను పునఃపరిశీలించి, పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయకుండా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెట్టి సురేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేకల భాస్కర్, కరకపల్లి దేవిడ్, ధ్రువ కుమార్ ,చెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంగా మారిన సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పై నిర్మించిన వంతెన

### బ్రిడ్జి పై మొత్తం పెద్ద పెద్ద గుంతలతో ఐరన్ రాడ్ లు పైకి తేలిన వైనం

### శాశ్వత మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రమాదాలు తప్పవంటున్న వాహనదారులు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 24 (వార్త వేకువ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం జింకల గూడెం వద్ద లిసీతారామ ప్రాజెక్టు కెనాల్ పై నాసిరకంతో నిర్మాణం చేసిన బ్రిడ్జిలి రాత్రింబవళ్ళు వందలాది వాహనాలతో రద్దీగా తిరుగుతున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్ వంతెన, పై సుమారు అడుగు లోతు గోతులు ఏర్పడి రాడ్లు పైకి తేలి పెద్ద వాహనాలు కానీ ద్విచక్ర వాహనదారుల మరియు ఆటో లు, కార్లులలో ప్రయాణం చేస్తున్న వారికి ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా తయారైన సీతారామ ప్రాజెక్టు కెనాల్ పై నిర్మాణం చేసిన బ్రిడ్జి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ఒక పెద్ద ప్రైవేటు కన్స్ట్రక్షన్ సంస్థ కాంట్రాక్ట్ తీసుకొని ఆ సంస్థ ధనాపేక్ష ధ్యేయంగా పనులు చేసి నాసిరకంగా ఇటువంటి బ్రిడ్జిలను నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైనం,ఆ కన్స్ట్రక్షన్ నిర్మాణం చేసిన బ్రిడ్జికి వంత పలుకుతున్న కొందరు సంబంధిత శాఖ అధికారులు అని సమాచారం నిత్యం రద్దీగా ఉండే బ్రిడ్జిపై ఇకనైనా శాశ్వత మరమ్మత్తులు చేయకపోతే పెద్ద పెను ప్రమాదాలు జరగవచ్చునని ఆందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు,కొందరు వాహనదారులు మాట్లాడుతూ మా దగ్గర నుండి వేల రూపాయల టాక్సు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఇటువంటి నాసిరకం బ్రిడ్జిలు నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ బ్రిడ్జి పై ఏర్పడిన గుంతలను పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మతులు చేయించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న వాహన దారులు మండల ప్రజలు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ నిధులు తక్షణమే విడుదల చేయాలి




**భద్రాద్రి జిల్లా ఆగస్టు 24 (వార్త వేకువ) :** మణుగూరు మండల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం (100 రోజుల పని కార్డు) ద్వారా అందవలసిన రూ. 60,000/- ఆర్థిక సహాయం విడుదలలో జరుగుతున్న తీవ్ర జాప్యం, ఆలస్యంపై సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం ప్రజావాణిలో మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల రెవెన్యూ అధికారి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి హామీ అను సంధానం ద్వారా మంజూరవ్వా ల్సిన సొమ్ము జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సాంకేతిక కారణాలంటూ అధికారులు కాల యాపన చేస్తున్నారని, కర్నె రవి, మండిపడ్డారు. పెండింగ్ పనులకు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ల సమన్వయ లోపం, జియో ట్యాగింగ్ చేయకపోవడం, మస్టర్ రోల్స్ సమర్పించ కపోవడం మరియు డేటా ఎంట్రీ ప్రాసెస్ ఆలస్యం వల్ల లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు పడు తు న్నారని తెలిపారు. అప్పులు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టిన నిరుపేద లబ్ధిదారులు, సొమ్ము వేళకు అందక తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదర్కొంటు న్నారని వివరించారు. ఈ సందర్భంగా కర్నే రవి మాట్లాడుతూ, తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, పెండింగ్‌లో ఉన్న జియో ట్యాగింగ్, మస్టర్ ప్రాసెస్ పనులను పూర్తి చేయించాలని, అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ నిధులను త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## నాదర్గుల్ రోడ్డు పనుల వేగవంతానికి

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు



**బడంగ్ పేట్ ఆగస్టు 24 (వార్త వేకువ) :** జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ నాదర్ గుల్ గ్రామంలో ధ్వంసమైన రహదారుల పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాదర్ గుల్ గ్రామంలో పర్యటించిన ఆమె, నాదర్గుల్ మెయిన్ రోడ్డు (నాదర్ గుల్ విలేజ్) నుంచి గాంధీనగర్ వరకు దెబ్బతిన్న రహదారి పరిస్థితిని పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బడంగ్ పేట్ సర్కిల్ ఏఈ, డిఈలకు చెప్పారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. నాదర్ గుల్ గవర్నమెంట్ స్కూల్ నుండి ఆదిభట్ల వరకు దెబ్బతిన్న రహదారి నిర్మాణం కోసం రూ.75 లక్షలు మంజూరు చేసి, టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే ఈ రహదారి పనులు ప్రారంభమవుతాయని, రవాణా సౌకర్యాన్ని త్వరితగతిన పునరుద్ధరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ హైవే బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్

**చౌటుప్పల్, ఆగష్టు24 (వార్త వేకువ):** చౌటుప్పల్ పట్టణ కేంద్రం లో కొనసాగుతున్న జాతీయ రహదారి బ్రిడ్జి,రోడ్డు నిర్మాణ పనులను అధి కారులు వేగవంతం చేసి, ప్రజలు,వాహనదారులకు ఇబ్బందులు లేకుం డా తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమ వారం చౌటుప్పల్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.

**ట్రాఫిక్ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు**

విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి65 మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, వలిగొండ, మునుగోడు, నారాయణపూర్, ధర్మోజిగూడెం, గుజ్జ,భువనగిరి తదితర ప్రాంతాల నుంచి చౌటుప్పల్‌కు వచ్చే ప్రజలు కూడా ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారని సుర్వి యాదయ్య గౌడ్ తెలిపారు.బ్రిడ్జి,రోడ్డు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగి ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా ఉదయం,సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని,నిర్మాణ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతంలో సరైన బారికేడ్లు,హెచ్చరిక బోర్డులు,రాత్రివేళల్లో లైటింగ్,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.



బ్రిడ్జి నాణ్యత ప్రమాణాలపై సందేహాలు

బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, సంబంధిత ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం,నాణ్యత లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

**బ్రిడ్జి పనులను పర్యవేక్షించని జిల్లా మంత్రి,పార్లమెంట్ సభ్యులు**

రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చౌటుప్పల్‌లో జరుగుతున్న బ్రిడ్జి,రోడ్డు పనులను పరిశీలించేందుకు ఇప్పటివరకు రాకపోవడం దురదృష్టకరమని సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు.అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పట్టించు కోకుండా ఢిల్లీకే పరిమితమయ్యారని ఆరోపించారు.ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి పరిష్కరించేందుకు



ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.బ్రిడ్జి,రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు, పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీఓకు అందజేసిన వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, మును గోడు బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మండల నాయకులు బోయ శ్రీరాములు,ధర్మోజిగూడెం గ్రామ అధ్యక్షులు బత్తుల సింహాద్రి,నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం,గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య,నాయకులు పొట్ట జంగయ్య,సుర్వి లింగస్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## యువత మేలుకో.. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలి..

### విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్

**భద్రాద్రి జిల్లా ఆగస్టు 24 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణంలో, జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ భద్రాచల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ భద్రాచల పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ అరుణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటి ప్రభావం మరియు వాటికి దూరంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. అలాగే 4వ వార్డు మెంబర్, ఎస్ఎఫ్ఐ పట్టణ ఇంచార్జ్ బండారు శరత్ బాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు విద్యార్థులు, యువత ఎట్టి పరిస్థితుల్లోనూ బానిస కావద్దని సూచించారు. డ్రగ్స్ మొదట సరదాగా లేదా స్నేహితుల ఒత్తిడితో ప్రారంభమైనప్పటికీ, క్రమంగా తీవ్రమైన వ్యసనంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యంతో పాటు చదువు, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.





డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు మరియు ప్రజలు డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉన్నప్పుడు పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. విద్యార్థులు ఏవైనా సమస్యలను ఎదుర్కొంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.4వ వార్డు మెంబర్, ఎస్ఎఫ్ఐ పట్టణ ఇంచార్జ్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో చదువు అత్యంత ముఖ్యమైనదని, తమ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలని అన్నారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని తమలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని సూచించారు.యువత ఏ దేశానికైనా ప్రధానమైన శక్తి అని, అలాంటి యువత డ్రగ్స్‌కు బానిస అయితే సమాజం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. అందువల్ల డ్రగ్స్ వ్యతిరేక పోరాటాన్ని కేవలం పోలీసు శాఖకే పరిమితం చేయకుండా ప్రభుత్వం, విద్యాశాఖ, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాలు కలిసి ముందుకు సాగాలని కోరారు.ఎస్ఎఫ్ఐ భద్రాచల పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కూడా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా తమ తోటి విద్యార్థులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ వ్యాప్తికి ప్రధాన కారణాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తూ ముఖ్యంగా విద్యాసంస్థలు, కళాశాలలు, హాస్టళ్లు మరియు యువత ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీసీ కార్యాలయం ముందు జనప్రియ వాసుల ధర్నా

**బడంగ్ పేట్ ఆగస్టు 24 (వార్త వేకువ ) :** మీర్ పేట్ జనప్రియ అపార్ట్ లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం జనప్రియ అపార్ట్ వాసులు కుటుంబ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనప్రియ కాలనీ లో దాదాపు నాలుగు నెలలుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, ఇదే విషయాని పలు మార్లు బడంగ్ పేట్ సర్కిల్ డీసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి, అభ్యర్థించినట్లు చెప్పారు. ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో కాలనీ వాసులందరం బడంగ్ పేట్ సర్కిల్ కార్యాలయంలో ముందు నిరసన చేపట్టినట్లు చెప్పారు. నీటి సమస్య నా పరిధిలోకి రాదని, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను కలవాలని సర్కిల్ డీసీ సమ్మయ్య వారిపై నెట్టివేసి తప్పించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎండి అధికారులను అడిగితే, జనాప్రియలో వాటర్ మెన్లకు జీతాలు ఇచ్చేది, సర్కిల్ కార్యాలయం నుంచే కాబటి, ఈ సమస్యను డీసీ పరిష్కరించాలని చెబుతున్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్, జిహెచ్ఎంసి అధికారులు ఒకరిపై ఒకరు పెట్టుకుంటూ జనప్రియ నేటి ఎద్దుల సమస్యను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. అందువలన సర్కిల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టినట్లు చెప్పారు.

**పోలీసుల జోక్యం**

జనప్రియ కాలనీ వాసుల ధర్నా తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. కాలనీ వాసులను శాంతిపచేసి, డీసీ సమ్మయ్య తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. డీసీ



హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి జనప్రియకు నేటి ఇతడు లేకుండా ఒక పర్మినెంట్ వాటర్ మెన్ ను కేటాయించాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించడంతో సమస్య సద్దుమణిగింది. జనప్రియ వాసుల ఆందోళన తో దిగివచ్చినా అధికారులు సమస్యను పరిష్కరించారు.

## పంతంగి హత్య కేసును చేదించిన చౌటుప్పల్ పోలీసులు

### అక్రమ సంబంధానికి అడ్డు తొలగించేందుకే హత్య

### ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలింపు

### డిఎస్పి పి.మధుసూదన్ రెడ్డి సిఐ జి. మన్మధ కుమార్

**చౌటుప్పల్,ఆగష్టు24 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ సమీపంలోని శనిగలగుట్ట వద్ద ఆదివారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో జరిగిన అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు దానయ్య(36) హత్య కేసులో నిందితులను చౌటుప్పల్ డిఎస్పి పి.మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో సిఐ జి.మన్మధ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. డిఎస్పి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో డిఎస్పి ఆఫీసులో ఆదివారం సాయంత్రం విలేకరుల ప్రెస్ మీట్ నిర్వహించారు.

భార్య అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడాని హత్య

అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మృతుడు రాపోలు దానయ్య భార్య,రాపోలు శారద(34)కు అదే గ్రామానికి చెందిన తన సొంత బావ(మృతుని అన్న)కుమారుడైన రాపోలు శివ(19)తో గత 8 నెలలుగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.తన భర్త



దానయ్య తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే ఉద్దేశంతో రాపోలు శారద తన ప్రియుడైన రాపోలు శివతో కలిసి పథకం ప్రకారం ఈనెల 23ఆదివారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో తాను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్న పంతంగి గ్రామ శివారులోని శనగలగుట్ట వద్ద రాపోలు దానయ్య ను వారిద్దరు బండరాయితో దాడి చేశారు.అనంతరం శారద మృతుని కాళ్లు పట్టుకొనగా ఆమె ప్రియుడు శివ కర్రతో దానయ్యను తల,ఇతర శరీర భాగాలపై విచక్షణారహితంగా దాడికి చేయగా తీవ్ర గాయాల పాలైన దానయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని డిఎస్పి తెలిపారు.మృతుని భార్య రాపోలు శారదకు బావ కుమారుడైన శివ తోపాటు ఎంతో మందితో అక్రమ



సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు.కానీ ఈ హత్య కేసులో వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి,నిందితులను అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం అరెస్టు చేసి,నిందితులను కోర్టులో హాజరు పరచగా,న్యాయస్థానం ఆదేశాల మేరకు ఇద్దరు నేరస్తులను రిమాండ్ కు తరలించారు.ఈ కేసు దర్యాప్తులో చౌటుప్పల్ డీఎస్పీ పి.మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో సిఐ జి.మన్మధ కుమార్,ఎస్సైలు కే.యాదగిరి, పి.రవీందర్,బి.అజయ్ భార్గవ్,కానిస్టేబుళ్లు అశోక్,ఉదయ్,జంగయ్య మరియు సిబ్బంది సమన్వయంతో కేసును చేదించడంతో డిఎస్పి మధుసూదన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

## మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి !

### నెలాఖరులో రైతులకు సాగునీరు అందించాలి !

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి జిల్లా ఆగస్టు 24 (వార్త వేకువ) :** అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్ట్ మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,పాయం, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.అనంతరం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై సమీక్షించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు అందించడమే



లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సంబంధిత అధికారులు, ఎస్ఐ రాజేష్ పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఒరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,



మాజీ ఎంపీపీ ఊసా అనిల్ కుమార్, ఆవుల రవి, సామకూరి వెంకన్న, గొల్లపల్లి నరేష్, విజయ్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రం మంత్రి టీజీ భరత్

**పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం పెట్టుబడుల నుంచి ఉత్పత్తి వరకు ప్రభుత్వమే భాగస్వామి**

**బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు అవకాశాలను కలిసే వేదిక' కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్**



**కర్నూలు :** పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ భరత్ అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బెంగళూరులోని లీలా ప్యాలెస్ హోటల్‌లో భారతీయ పరిశ్రమల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి సంయుక్తంగా నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్.. పెట్టుబడులు అవకాశాలను కలిసే వేదిక' కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రభుత్వం వారికి భాగస్వామిగా నిలుస్తుందని చెప్పారు. పెట్టుబడిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా వ్యవస్థను మారుస్తున్నామని తెలిపారు. పెట్టుబడిదారుల సమయం ఎంతో విలువైనదని, అనుమతుల్లో జరిగే ప్రతి ఆలస్యం పెట్టుబడిపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఒప్పందాలు చేసుకోవడంతో ప్రభుత్వ బాధ్యత ముగియదని, ప్రాజెక్టు ప్రారంభం నుంచి ఉత్పత్తి, విస్తరణ, ఎగుమతుల వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1,053 కిలోమీటర్ల సముద్రతీరం రాష్ట్రానికి ఎంతో కీలకమైన ఆర్థిక వనరని మంత్రి అన్నారు. నౌకాశ్రయాలు, పారిశ్రామిక మార్గాలు, రహదారులు, రైల్వేలు, ఇంధన వనరులు, భూమి, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో విద్యుత్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, ఆధునిక తయారీ, జీవ శాస్త్రాలు, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధనం, హరిత హైడ్రోజన్, హరిత అమ్మోనియా, సుస్థిర ఇంధన రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బెంగళూరులోని పారిశ్రామికవేత్తలు తమ తదుపరి పరిశ్రమలు, తయారీ కేంద్రాలు, ఎగుమతి కేంద్రాలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో భూమి, మౌలిక వసతులు, మానవ వనరులు, ఇంధన వనరులతో పాటు అభివృద్ధి సాధించాలన్న బలమైన సంకల్పం ఉందన్నారు. పరిశ్రమలకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. అనుమతులు ఆలస్యం కావడం, మౌలిక వసతుల కొరత, విధానాల్లో మార్పులు వంటి అంశాలను తెలియజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశ్రమల పెట్టుబడులు పెరిగితే రాష్ట్ర ఆర్థికాభివృద్ధితో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలు హాజరై తమ ఆలోచనలు, పెట్టుబడి ప్రణాళికలు, విస్తరణ ప్రాజెక్టులతో రావాలని మంత్రి ఆహ్వానించారు. సమావేశాలను నిర్ణయాలుగా, ఒప్పందాలను వాస్తవ ప్రాజెక్టులుగా మార్చి ఉత్పత్తి, ఎగుమతుల దిశగా ముందుకు సాగడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెట్టుబడులు, ఆవిష్కరణలు, భారీ స్థాయి పారిశ్రామిక అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర భవిష్యత్తును నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ నిర్వహించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతులు, అనుమతులు, ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, పరిశ్రమల ఏర్పాటులో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈడీబీ సీ.ఈ.ఓ షణ్మోహన్, సీఐఐ కర్ణాటక వైస్ చైర్మన్ సామ్ చెరియన్, జే.కే మెయిని ప్రీసియన్ టెక్నాలజీస్ యం.డి గౌతమ్ మెయిని, హెచ్ఎఫ్‌సీఎల్ లిమిటెడ్-డిఫెన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సంపత్ కుమరన్ ఎస్.టి. తదితరులు పాల్గొన్నారు.

# కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించాలి

**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష . రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం**

**కరువు పరిస్థితులపై వివరించిన శ్రీహర్ష . పంటల బీమా చెల్లింపులు చేపట్టాలి**

**గుండ్రేవుల డీపీఆర్ పనులు వేగవంతం చేయాలి . రైతుల వలసలను అరికట్టాలి**



**కర్నూలు :** కర్నూలు జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో రైతులతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జాతీయ కరువు నిర్వహణ విధానం మార్గదర్శకాల ప్రకారం కర్నూలు జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించే అధికారిక అంచనా ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. వర్షాభావంతో పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు వివరించారు. రైతుల వలసలను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతుల తరఫున ప్రభుత్వం పంటల బీమా మొత్తాన్ని ముందుగా చెల్లించి, బీమా క్లెయిమ్ మొత్తం వచ్చిన అనంతరం సర్దుబాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లాలో రైతుల జీవనోపాధిని కాపాడేందుకు తక్షణ పరిపాలనా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కేపియస్ సభ్యులు పులకుర్తి భాస్కర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, నౌషద్ భాష, సి,బెలగల్ పరమేష్, బి,తాండ్రపాడు వెంకటేష్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్

**కర్నూలు :** రిడ్జ్ స్కూల్, లక్ష్మీపురం, కర్నూలులో నిర్వహిస్తున్న సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆగస్టు 24 తేదీల్లో ఉత్కంఠభరితంగా కొనసాగాయి. సౌత్ జోన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థి ఆర్చర్లు ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రికర్వ్ విభాగంలో హోరాహోరీ పోటీ ఆగస్టు 23న రికర్వ్ విభాగంలోని పోటీలు రెండు గ్రౌండ్లలో నిర్వహించారు. అండర్-14, అండర్-17, అండర్-19 బాలబాలికల విభాగాల్లో పోటీలు జరిగాయి. గ్రౌండ్-1లో అండర్-17, అండర్-19 రికర్వ్ బాలికలు, అండర్-19 రికర్వ్ బాలురు 60, 70 మీటర్ల దూరాల్లో పోటీపడగా, అండర్-17 రికర్వ్ బాలురకు 60 మీటర్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. గ్రౌండ్-2లో అండర్-14 రికర్వ్ బాలురు, బాలికలు 40 మీటర్ల దూరంలో పోటీపడ్డారు. ప్రతి విభాగానికి ముందు అధికారిక ప్రాక్టీస్, ర్యాండమ్ ఎక్విప్‌మెంట్ చెకింగ్ నిర్వహించారు. కాంపౌండ్, ఇండియన్ రౌండ్ పోటీలు ఆగస్టు 24న కాంపౌండ్ మరియు ఇండియన్ రౌండ్ విభాగాల్లో పోటీలు కొనసాగాయి. గ్రౌండ్-1లో అండర్-17 కాంపౌండ్ బాలురు 50 మీటర్ల దూరంలో పోటీపడగా, అనంతరం అండర్-17 కాంపౌండ్ బాలికలు, అండర్-19 కాంపౌండ్ బాలురు, బాలికల పోటీలు జరిగాయి. గ్రౌండ్-2లో అండర్-14 కాంపౌండ్ బాలురు, బాలికలు 40 మీటర్ల దూరంలో పోటీపడ్డారు. అనంతరం అండర్-19 ఇండియన్ రౌండ్ బాలురు, బాలికలు, అండర్-17 ఇండియన్ రౌండ్ బాలికల పోటీలు నిర్వహించారు. రెండు రోజులుగా కొనసాగుతున్న పోటీల్లో విద్యార్థి ఆర్చర్లు ఏకాగ్రత, క్రమశిక్షణ, నైపుణ్యం, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఆకట్టుకుంటున్నారు. కోచ్‌లు, మేనేజర్లు, అధికారులు మరియు రిడ్జ్ స్కూల్ సిబ్బంది సమన్వయంతో పోటీలు సజావుగా కొనసాగుతున్నాయి. ఛాంపియన్‌షిప్‌లోని మిగిలిన



పోటీలు ఆగస్టు 25న కొనసాగనున్నాయి. యువ ఆర్చర్లకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రతిష్ఠాత్మక వేదికను అందిస్తున్న ఈ సీబీఎస్ఈ సౌత్ జోన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌కు ఆతిథ్యం ఇవ్వడం రిడ్జ్ స్కూల్‌కు గర్వకారణం.

# ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

**ప్రజలకు నగరపాలక సేవలు సులభంగా అందాలి . నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు**

**ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు**



**కర్నూలు :** కర్నూలు నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 17 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, డిసిపి శబ్నం శాస్త్రీ, ఏసిపి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్, మంజూర్ బాష, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# గురజాలలో గొడవలకు తావులేదు.. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి





**నందవరం :** నందవరం మండలంలోని గురజాల గ్రామంలో పొలాలకు వెళ్లే రస్తా విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో నిన్న జరిగిన ఘటన పొలాలకు వెళ్లే రహదారి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి కానీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని గురజాల తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి, టీడీపీ మాజీ సర్పంచ్ రంగస్వామి మన న్యూస్ తో అన్నారు. సర్వే నెంబర్ 154 శ్రీరాములు పొలం 8:45 సెంట్లకు,155 లో ప్రభుత్వ భూమి 3:38 సెంట్లు,అందులో 12 సెంట్లు సాగుచేసుకుంటున్నాడు, శ్రీరాములు మేనల్లులు అయిన హనుమంతు,నరసింహులు పై దాడి జరిగింది. దాడి చేసినవారు హనుమంతు,రామాంజినేయులు, భీమరాయుడు,ఉరుకుందు, మరియు భార్య కొడుకులు ఇద్దరు రాఘవేంద్ర, చంద్రన్న, ట్రాక్టర్ ఆపి దాడిచేసారు. ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో ప్రజలు సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలి తప్ప రాజకీయ విభేదాలు, చిన్నచిన్న సమస్యలను కారణంగా చూపి గొడవలు సృష్టించడం సరైన పద్ధతి కాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇకనైనా సంయమనం పాటించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని, సమస్య ఏదైనా అధికారుల ద్వారా పరిష్కరించుకునే ప్రజాస్వామ్య పద్ధతిని పాటించాలని కోరారు. గురజాల గ్రామంలో ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని వర్గాల వారు సహకరించాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు జయరాముడు, వరాలు, వెంకటరాముడు,కర్ణ, దేవరాజు, బన్నెల రాముడు, మోషే,ముద్దు రాముడు,రాజు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



**కర్నూలు :** మాశీటేశ్వరి ఇండోస్ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్నటువంటి జెస్సికా ఎనిమిదో తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ నెల అనగా 24 25 మరియు 26 తేదీల్లో తిరుపతిలో జరిగే హాకీ పోటీల్లో పాల్గొన్నది ఎంపికైన క్రీడాకారుని పాఠశాల డైరెక్టర్ గౌరవనీయజరిగిం,రాజశేఖర్ ప్రధానోపాధ్యాయు మీనాక్షి, విల్సన్ అగస్టీన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని అభినందించడం తెలిపారు.

# పోతిరెడ్డిపాడు సందర్శనకు వెళ్తున్న వైసీపీ నేతలను అడ్డుకోవడం దుర్మార్గం

**రాయలసీమ నీటి హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం**

**వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి**



**కర్నూలు :** పోతిరెడ్డి పాడు ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళ్తున్న వైఎస్ఆర్సీపీ నేతలను పోలీసులు అడ్డుకోవడంపై వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాకు సంబంధించిన ఇన్‌చార్జ్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి శైలజానాథ్ , అనంతపురం, కడప జిల్లాల నుంచి వచ్చిన నాయకులతో పాటు పలువురు పార్టీ ముఖ్య నేతలు పోతిరెడ్డిపాడు సందర్శనకు వస్తే పోలీసులను అడ్డుపెట్టి నిలువరించడం దారుణమన్నారు. మేమేమైనా ఉగ్రవాదులమా, నక్సలైట్లమా పోతిరెడ్డిపాడు వద్దకు వెళ్లి అక్కడి నీటి పరిస్థితిని పరిశీలించి, ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఎందుకు పూర్తిగా వినియోగిం చుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి మాత్రమే వెళ్తున్నామని కాటసాని తెలిపారు. అలాంటి ప్రజాస్వామ్య కార్యక్రమానికి ఇంత భారీగా పోలీసులను మోహరించడం ఎందుకని ప్రశ్నిం చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచి, గోరకల్లు రిజర్వాయర్‌ను నిర్మించి రాయలసీమకు నీటి భద్రత కల్పించారని గుర్తుచేశారు. ప్రస్తుతం నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ రాయలసీమ రైతులకు వాటిని పూర్తిస్థాయిలో వినియోగించకుండా అడ్డుకోవడం అన్యాయమన్నారు. తుంగభద్ర, శ్రీశైలం జలాల్లో



మనకు దక్కాల్సిన వాటాను పూర్తిగా వినియోగిం చుకోవాలని, తాగునీటి అవసరాలకు సరిపడా నీటిని నిల్వ చేసుకున్న తర్వాత రైతులకు సాగునీరు అందించాలని కాటసాని డిమాండ్ చేశారు. ఎస్ఆర్బీసీకి నీటిని విడుదల చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు, పశువులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రాయలసీమలోని రిజర్వా యర్లను నింపి రైతులకు కనీసం ఒక పంట పండించుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రైతులపై పోలీసుల దౌర్జన్యం ఆపాలి**

కర్నూలు జిల్లాలో రైతులు ఏర్పాటు చేసుకున్న మోటార్లను తొలగించడం, రైతులను బెదిరించడం వంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని పోలీసు శాఖను కాటసాని కోరారు. రైతుల పట్ల దౌర్జన్యంగా వ్యవహరించవద్దని, పోలీసులు రైతుల రక్షణ కోసం పనిచేయాలని సూచించారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై రైతుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని కాటసాని తెలిపారు. అవసరమైతే రాయలసీమకు చెందిన అన్ని వర్గాల నాయకులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. రాయలసీమకు రావాల్సిన నీటి హక్కులను సాధించే వరకు మా పోరాటం ఆగదు. రైతులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామన్నారు.

# కర్నూలు నగరంలో శబ్ద కాలుష్యంపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**55 వాహనాలపై ఎంవీఐ ఈ-చలాన్లు**



**కర్నూలు :** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ పీసీఆర్ సర్కిల్ పరిసర ప్రాంతాల్లో శబ్ద కాలుష్య నియంత్రణ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అధిక శబ్దం చేస్తున్న 5 మోడిఫైడ్ సైలెన్సర్లు కలిగిన ద్విచక్ర వాహనాలను గుర్తించి, సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా పెద్ద శబ్దంతో హారన్లు వినియోగిస్తున్న 50 ఆటోలను గుర్తించారు. హారన్ల ను తొలగించారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 55 వాహనాలపై ఎంవీఐ చట్టం ప్రకారం ఈ-చలాన్లు విధించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, నివాస ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ హెచ్చరించారు. మోడిఫైడ్ సైలెన్సర్లు, అధిక శబ్దం చేసే హారన్లను వినియోగించకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

# కర్నూల్లో శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం న్యాయవాదుల నిరాహార దీక్ష






**కర్నూలు :** కర్నూల్లో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు శాశ్వత బెంచు ఏర్పాటు చేసే వరకు తమ పోరాటాన్ని విరిమించేది లేదని కర్నూల్ జిల్లా న్యాయవాదుల సంఘం స్పష్టం చేసింది. సంఘం పిలుపుమేరకు ఆగస్టు 24 నుంచి 28వ తేదీ వరకు ఐదు రోజులపాటు న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ వివిధ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కర్నూల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి చంద్రుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కర్నూలు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నిరాహారదీక్ష శిబిరంలో మొదటి రోజు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్ష చేపట్టారు,"షెడ్యూల్ బెంచ్ వద్దు హైకోర్టు గురించి మాత్రమే కావాలి"అంటూ ప్లే కార్డు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. 2014 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని న్యాయవాదులు పేర్కొన్నారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని ఒకచోట, హైకోర్టు మరోచోట ఉండాలని అంశాన్ని వారు గుర్తు చేశారు. కర్నూల్లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తూ వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలని, బడ్జెట్లో రూపాయలు రెండు వేల కోట్లు కేటాయించి హైకోర్టు నిర్మాణ పనులను ప్రారంభించాలని కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి చంద్రుడు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ నెరవేరేవరకు జిల్లా వ్యాప్తంగా కోర్టు విధులను సంపూర్ణంగా బహిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు వి చంద్రుడు ఆధ్వర్యంలో న్యాయవాదులు కర్నూలు కలెక్టరేట్ కు వెళ్లి శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. మొదటిరోజు నిరాహార దీక్షలో కేసి రాముడు, జై రసూల్ ఖాన్, ఎం రాజేంద్రప్రసాద్, సి.వి రామ్ ప్రసాద్, ఏ చైతన్య, ఆర్ నరసింహ, రామకృష్ణ ,దివాకర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఏ రామ సుబ్బారెడ్డి, కపిలేశ్వరయ్య, నాగేంద్రనాథ్, వై జయరాజ్, బీవీ రమణారెడ్డి, బి నాగలక్ష్మి దేవి, కే ఓంకార్ తో పాటు పలువురు సీనియర్, జూనియర్, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఇది కర్నూలు జిల్లా ప్రజల,న్యాయవాదుల సుదీర్ఘకాల ఆకాంక్ష అయిన శాశ్వత హైకోర్టు బెంచ్ సాధించేవరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి చంద్రుడు ప్రధాన కార్యదర్శి టి. మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఓటర్లకు 'సర్' నోటీసులు మీకు వస్తాయో, రావో ఇలా చెక్ చేసుకోండి

**సర్?లో ఓటర్లకు నేటి నుంచి దశలవారీగా నోటీసులు**

**అనామలీస్, అన్-మ్యాపింగ్ విభాగాల ఓటర్లకు**

**తాఖీదులు - నోటీసులు అందుకోనున్న 92.87 లక్షల**

**మంది ఓటర్లు - అనామలీస్‌లో 60.51, అన్**

**మ్యాపింగ్‌లో 32.36 లక్షలు**



ఓ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 'అనామలీస్, అన్-మ్యాపింగ్' వర్గాల కింద గుర్తించిన ఓటర్లకు సోమవారం నుంచి దశల వారీగా నోటీసులు జారీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 92.87 లక్షల మంది ఓటర్లకు ఈ నోటీసులు అందనున్నాయి. ఇందులో 60.51 లక్షల మంది 'అనామలీస్'?లో, 32.36 లక్షల మంది 'అన్-మ్యాపింగ్' వర్గంలో ఉన్నారు. ఈ నెల 17న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదలైనప్పటికీ, మరుసటి రోజే ప్రారంభం కావాల్సిన నోటీసుల పంపిణీ వివిధ కారణాల వల్ల వాయిదా పడింది. సోమవారం నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్?వో) ఇంటింటికీ వెళ్లి ఈ నోటీసులను అందజేస్తారు.

### నిర్ణీత రోజు ఓటరు హాజరు కావాల్సిందే :

నోటీసును అందజేసే సమయంలో ఓటరు ఫొటో తీసి నిర్దేశిత యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. నోటీసు స్లిప్‌లో జారీ చేసిన తేదీ, నిర్దేశించిన సమయం, నోటీసు జారీకి గల కారణం వంటి వివరాలు ఉంటాయి. రోజుకు 3 సమయ విభాగాలు ఏర్పాటు చేశారు. ఓటరుకు వారి నిర్దిష్ట సమయం గురించి తెలియజేస్తారు. నిర్ణీత సమయంలో ఓటరు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ముందు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ నిర్ణీత రోజున హాజరు కాలేకపోతే, ఓటరు తర్వాత వచ్చి కారణాన్ని వివరించవచ్చు. అప్పుడు వేరొక తేదీ కోసం కొత్త నోటీసు జనరేట్ చేస్తారు.

### నేటి నుంచి ఓటర్లకు 'సర్' నోటీసులు

అయితే ఆ కొత్త తేదీన మాత్రం ఓటరు తప్పనిసరిగా హాజరై అవసరమైన పత్రాలను సమర్పించాలి. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో రోజుకు సుమారు 200 మంది నోటీసులకు హాజరయ్యేలా స్లిప్‌లను రూపొందిస్తున్నారు. గ్రామీణ జిల్లాల్లో ఇప్పటికే ఈఆర్వోలతో పాటు ఏఈఆర్వోలను కూడా నియమించారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో నోటీసులు అందుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున, అదనపు ఏఈఆర్వోలను నియమిస్తున్నారు. నోటీసులు అందుకున్న ప్రముఖులు, ప్రవాస భారతీయులు, సెలబ్రిటీలు నేరుగా ఈఆర్వో ముందు హాజరు కావాల్సిన అవసరం లేకుండా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అవసరమైన పత్రాలను సమర్పించేలా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఆందోళన చెందాల్సిన పని లేదు :

నోటీసు అందుకున్నంత మాత్రాన ఓటు తొలగిపోతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఓటర్లు కేవలం నిర్ణీత తేదీ సమయంలో అవసరమైన పత్రాలను సమర్పిస్తే సరిపోతుందని చెబుతున్నారు. అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇస్తున్నారు. ఓటర్లు సమర్పించిన పత్రాలను సరిచూడటం ద్వారా చిన్న చిన్న తప్పులను విచక్షణ ఆధారంగా వారి వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలతో సరిచూసుకుని ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈఆర్వోలకు అంతర్గతంగా ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. భారీ వ్యత్యాసాలు కనిపిస్తే భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన పత్రాలను నిబంధనల ప్రకారం తప్పనిసరిగా పరిశీలించాల్సి ఉంటుంది.

### నోటీసు జాబితాలో ఉన్నారో లేదో ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోండిలా :

ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించి మీకు నోటీసు వస్తుందో లేదో మీరు ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ను సందర్శించండి. అందులో అంబవఒ" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి. ఆ ఆప్షన్‌ను ఎంచుకుని, మీ ఫోన్ నంబర్ లేదా నంబర్‌ను నమోదు చేసిన తర్వాత, మీకు ఒక ్యూ వస్తుంది. ఆ ్యూని నమోదు చేయడం ద్వారా మీ పేరు నోటీసు జాబితాలో ఉందో లేదో తెలుస్తుంది. మీ పేరు, నంబర్, నియోజకవర్గం, రాష్ట్రం, నోటీసుకు స్పందించడానికి గడువు తేదీ, పోలింగ్ బూత్ వివరాలు వంటి సమాచారం అక్కడ కనిపిస్తుంది. ఎన్నికల అధికారులు ఈ నోటీసులను దశల వారీగా జారీ చేస్తున్నారు. మీ పేరుకు సంబంధించి నోటీసు జారీ అయితేనే ఆన్‌లైన్‌లో మీ వివరాలు కనిపిస్తాయి. లేకపోతే మీరు మరొక రోజున తనిఖీ చేసుకోవాల్సి ఉంటుంది.

# హైదరాబాద్? వ్యాప్తంగా మోస్తరు జల్లులు తెలంగాణలో నాలుగు రోజులపాటు వర్షాలు

**నగరంలో ఉదయం నుంచి మోస్తరు వానలు - తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు - పలు ఉత్తర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**



రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ మరోసారి వర్షాలు జోరందుకున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌లో ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, రాంనగర్, విద్యానగర్, అడిక్‌మెట్, కవాడిగూడ, దోమలగూడ, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, నల్లకుంట, తిలక్‌నగర్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మహేశ్వరం, తుక్కుగూడ, శంషాబాద్, బాలాపూర్, కందుకూరు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్పేట్, యూసుఫ్?గూడా, సనత్?నగర్, పంజాగుట్ట, ఫిలింనగర్, బోరబండ, ఎర్రగడ్డ, ఎస్సార్?నగర్, కృష్ణానగర్, మధురానగర్ పరిసరాల ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.

### ఈ జిల్లాల్లో అతిభారీ వర్షాలు :

తెలంగాణలో వానలు క్రమంగా మళ్లీ ఊపందుకుంటున్నాయి. ఇవాళ్టి నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావారణ కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్? జారీ చేసింది. ఇక రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలతో పాటు ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

### బంగాళఖాతంలో అల్పపీడనం :

రేపు కూడా ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం వాతావరణ శాఖ తెలిపింది. ఎల్లుండి వరకు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఇవాళ ఉదయం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలపై అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని ఇది నైరుతి దిశగా పయనిస్తోందని ఐఎమ్?డీ వివరించింది.

### వర్షాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి :

ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు. బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా చెట్ల కింద నిలబడొద్దని, విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పిడుగులు పడినప్పుడు ప్రజలు కాంక్రీట్ భవనాలలో లేదా ఇతర సురక్షిత ప్రదేశాల్లోనే ఆశ్రయం పొందాలని సూచించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ జిల్లా అధికారులకు సూచనలు చేసింది.

### ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి :

హైదరాబాద్?లో భారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాతావరణ కేంద్రం పురపాలక, విపత్తు నిర్వహణ విభాగాలను హెచ్చరించింది. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించింది. వాగులు, వంకలు, చెరువులు, కల్వర్టుల్లో నీటిమట్టాలు పెరిగొచ్చని అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# బాహుబలి జేసీబీతో గచ్చిబౌలిలో ప్రమాదకర భవనం కూల్చివేసిన హైడ్రా

**గచ్చిబౌలి ఆంజనేయ నగర్‌లో ప్రమాదకర భవనం కూల్చివేత**

**నిన్న కూలిన భవనం పక్కనే దెబ్బతిన్న మరో నిర్మాణం**

**సీఎంసీ, హైడ్రా ఆధ్వర్యంలో సంయుక్త ఆపరేషన్**

**ముందుజాగ్రత్తగా సమీప అపార్ట్‌మెంట్ వాసుల తరలింపు**

**అనుమతుల్లేని అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిన అధికారులు**



రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ఆంజనేయ నగర్‌లో శనివారం ఓ ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన నేపథ్యంలో, దాని పక్కనే ప్రమాదకరంగా మారిన మరో బహుళ అంతస్తుల భవనాన్ని అధికారులు కూల్చివేశారు. సీఎంసీ (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), హైడ్రా బృందాలు సంయుక్తంగా ఆదివారం ఉదయం ఈ ఆపరేషన్ చేపట్టాయి. శనివారం సాజిద్ అనే వ్యక్తికి చెందిన భవనం కూలిపోవడంతో, దాని శిథిలాలు పక్కనే ఉన్న మరో ఏడంతస్తుల భవనంపై పడ్డాయి. దీంతో ఆ భవనం కూడా తీవ్రంగా దెబ్బతిని, ఏ క్షణమైనా కూలిపోయే స్థితికి చేరింది. ఈ నిర్మాణం వల్ల చుట్టుపక్కల భవనాలకు, ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని సీఎంసీ అధికారులు నిర్ధారించారు. వారి అభ్యర్థన మేరకు హైడ్రా బృందాలు రంగంలోకి దిగి కూల్చివేత పనులను ప్రారంభించాయి. ఈ భవనాలు అత్యంత సమీపంలో, ఎలాంటి ఖాళీ స్థలం లేకుండా నిర్మించడంతో కూల్చివేత సవాలుగా మారింది. 'బాహుబలి' జేసీబీ వంటి భారీ యంత్రాలను ఉపయోగిస్తూ, సమీపంలోని ఇతర నిర్మాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కూల్చివేత నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని స్టెర్లింగ్ వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌లోని నివాసితులను ఇళ్లు ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలోకి ప్రజలు రాకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆంజనేయ నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం 50 గజాల స్థలంలోనే ఏడంతస్తుల వరకు పేకమేడల్లా భవనాలు నిర్మించారని అధికారులు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించడంతో కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఈ ఘటనతో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నట్లు స్పష్టమవుతోంది.

## రూ.120 కోట్లతో గుడి బాట

# 100కి పైగా పుణ్యక్షేత్రాలకు రహదారి సౌకర్యం

**గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలకు రహదారి సౌకర్యం - 100కు పైగా ఆలయాలను 205 కిలోమీటర్ల పొడవైన రోడ్లతో అనుసంధానం - అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశం**



గ్రామీణ ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలకు రాకపోకలు సులభతరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'గుడిబాట' కార్యక్రమం వేగంగా అమలవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా దేవాలయాలను 205 కిలోమీటర్ల మేర రహదారులను అనుసంధానం చేసే బృహత్తర ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో రహదారుల పనులు వేగంగా సాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వీబీ జీరామ్‌జీ, సాస్కీ నిధుల ద్వారా ఈ రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. రూ.120 కోట్లతో 26 రహదారుల నిర్మాణం: పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా, రహదారి సౌకర్యం మెరుగుపడడం లేదన్న విషయం క్షేత్రస్థాయి పర్యటనల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో మారుమూల ప్రాంతాల్లోని ఆలయాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా 'గుడిబాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ.120 కోట్ల వ్యయంతో చేపట్టిన 26 రహదారుల నిర్మాణం పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 40 శాతం పనులు తుది దశకు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభం: అహోబిలంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం, మదనపల్లె నియోజకవర్గంలోని గట్టు వెంకటరమణస్వామి ఆలయం, మారుమూల ప్రాంతంలోని దేవరాయ నల్లగంగమ్మ ఆలయం, మద్రిపూడి సమీపంలోని పుడియగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఘాట్ రోడ్డు, సత్యవేడు నియోజకవర్గంలోని సింగిరికోన, సోమేశ్వరం--తలుపులమ్మలోవ మార్గం, ఐఎస్ జగన్నాథపురం ఘాట్ రోడ్ల నిర్మాణం పూర్తయింది. వీటిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాల పాటించాలి: ఇక సాస్కీ నిధులతో కోనసీమ జిల్లాలోని తిరుమల వాడపల్లి కరకట్ట మార్గం, రూ.3 కోట్లతో అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయ రహదారి, నిడదవోలులో ఆంజనేయస్వామి ఆలయ మార్గం, పూతలపట్టు నియోజకవర్గంలోని తోటవారిపల్లి మల్లేశ్వరస్వామి ఆలయ రహదారి పనులు పురోగతిలో ఉన్నాయి. శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించిన దాదాపు 72 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం వివిధ దశల్లో సాగుతోంది. పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించినట్లు ఆయన కార్యాలయం ఆదివారం వెల్లడించింది.

## కొత్తకొత్తగా వసతులు మెరుగ్గా

# ఎస్సీ విద్యార్థులకు నూతన హాస్టళ్లు

**కొత్త రూపురేఖలు, మెరుగైన వసతులు - 6 భవన సముదాయాల నిర్మాణం ఇప్పటికే పూర్తి - ఒక్కటి మినహా అన్నీ సెప్టెంబర్ నాటికి సిద్ధం**



విశాలమైన స్టడీ రూమ్‌లు, డైనింగ్ హాల్స్, వంటగదులు, తగినన్ని బాత్రూమ్‌లు, టాయిలెట్‌లతో సహా అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ఎస్సీ విద్యార్థుల కోసం ప్రభుత్వం హాస్టళ్లను అందుబాటులోకి తెస్తోంది. శిథిలమైన పైకప్పులు, కారుతున్న భవనాలు, ఇరుకైన గదుల కారణంగా విద్యార్థులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ముగింపు పలకడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రూ.86 కోట్ల వ్యయంతో 25 హాస్టళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, ఆరు భవన సముదాయాలు ఇప్పటికే ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. కృష్ణా జిల్లాలోని మొవ్వలో ఒక హాస్టల్ నిర్మాణం కోర్టు కేసు కారణంగా మధ్యలోనే నిలిచిపోయింది. మిగిలిన 18 భవనాలు సెప్టెంబర్ చివరి నాటికి విద్యార్థుల వినియోగానికి సిద్ధమవుతాయని అంచనా. ఒక్కో భవనానికి రూ.3--6 కోట్లు: అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, సంకీర్ణ ప్రభుత్వం ఎస్సీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. విద్యార్థులకు అనుకూలంగా లేని 25 హాస్టళ్లను గుర్తించి, మొదటి దశలో కేంద్రానికి ప్రతిపాదన సమర్పించడం ద్వారా పీఎం - అజయ్? పథకం కింద రూ.86 కోట్ల నిధులను సాధించింది. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర సౌకర్యాలను కల్పించేందుకు ఒక్కో భవనాన్ని రూ.3--6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవి: గజపతినగరం, రాయదుర్గం (కనేకల్), పామర్రు, ప్రొద్దుటూరు, కలసపాడు (కడప జిల్లా) నందికొట్కూరు. నంద్యాల జిల్లా నందికొట్కూరులోని ఎస్సీ బాలికల హాస్టల్?ను 50 సెంట్ల స్థలంలో నిర్మించారు. ఈ భవనంలో విశాలమైన గదులు, వంటగది, డైనింగ్ హాల్, స్టడీ రూమ్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఇందులో 150 మంది విద్యార్థినులు బస చేయవచ్చు. త్వరలో అందుబాటులోకి రానున్న ప్రాంతాలు: మహారాణిపేట (విశాఖపట్నం), కుమ్మరిపాలెం (భీమునిపట్నం), ఎస్. కోట, పార్వతీపురం, మైలవరం, విస్సన్నపేట, గుండుగొలను (ఏలూరు జిల్లా), అమృతలూరు (బాపట్ల), మాచర్ల, ఒంగోలు, యర్రగొండపాలెం, గూడూరు (కర్నూలు), కృష్ణగిరి (కర్నూలు), ఆత్మకూరు (నంద్యాల), పలమనేరు (రెండు కేంద్రాలు), మనుబోలు (నెల్లూరు) చంద్రగిరి. గత ప్రభుత్వ హయాంలో మూసివేత : అనంతపురం జిల్లాలోని కనేకల్ మండలంలో 2021 వరకు ఎస్సీ బాలికల కోసం 50 మంది సామర్థ్యం కలిగిన ఒక హాస్టల్ ఉండేది. గదులు ఇరుకుగా ఉండటం, సౌకర్యాల కొరత, నిర్వహణ భారం వంటి కారణాలను చూపుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం దానిని మూసివేసింది. దీనివల్ల అక్కడ ఉంటున్న 25 మంది విద్యార్థినులు ప్రభుత్వ వసతి సదుపాయాన్ని కోల్పోయారు, దాంతో వారు తమ ఇళ్ల నుంచే పాఠశాలకు రాకపోకలు సాగించాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత, కూటమి ప్రభుత్వం వసతి అవసరాన్ని గుర్తించి రూ.3 కోట్ల వ్యయంతో ఒక కొత్త హాస్టల్‌ను నిర్మించింది. ఈ భవనంలో 120 మంది విద్యార్థినులకు సరిపడా ఆరు విశాలమైన గదులు, డైనింగ్ హాల్, వంటగది, వార్డెన్ క్వార్టర్స్, వైద్య గది (మెడికల్ రూమ్)తో పాటు 16 చొప్పున మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉంటాయి.

## అగ్రరాజ్యంలో మరో విషాదం..

# హైదరాబాద్ యువకుడిని బలిగొన్న ఉద్యోగ వేట

**ఉద్యోగ వేటలో ఒత్తిడితో అమెరికాలో హైదరాబాద్ వాసి మృతి**

**మాస్టర్స్ పూర్తి చేసినా జాబ్ దొరక్క డిప్రెషన్‌కు గురైన సాయి ప్రదీప్**

**మృతదేహం తరలింపునకు ఫండ్‌రైజర్ ప్రారంభించిన కుటుంబ సభ్యులు**

**పెరుగుతున్న మరణాలపై ప్రవాస తెలుగు సంఘాల ఆందోళన**



అమెరికాలో ఉన్నత భవిష్యత్తు కోసం వెళ్లిన మరో తెలుగు యువకుడి జీవితం అర్ధాంతరంగా ముగిసింది. ఉన్నత చదువులు పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ముస్తి సాయి ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని ఆయన సోదరుడు సాయి ప్రణీత్ తెలిపారు. ఉద్యోగ అన్వేషణలో ఎదురైన తీవ్ర ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులే అతని ఆత్మహత్యకు కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. టెక్సాస్ రాష్ట్రంలోని శాన్ అంటోనియోలో నివసిస్తున్న సాయి ప్రదీప్ అండర్సన్ యూనివర్సిటీ ఆఫ్ బిజినెస్ నుంచి మాస్టర్స్ పట్టా పొందాడు. సప్లై చైన్ అనలిస్ట్‌గా ఆయనకు ఐదేళ్ల అనుభవం కూడా ఉంది. అయినప్పటికీ, చాలా కాలంగా ఉద్యోగం కోసం ప్రయత్నించి విఫలమయ్యాడు. అమెరికా జాబ్ మార్కెట్‌లో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి, డిప్రెషన్‌కు గురైనట్లు సమాచారం. ఈ విషాద వార్త తెలియడంతో తెలంగాణలోని ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. సాయి ప్రదీప్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి, అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబం ఒక ఫండ్‌రైజర్ ప్రారంభించింది. ఇటీవల కాలంలో అమెరికాలో ఉద్యోగ, వీసా సమస్యల కారణంగా తెలుగు విద్యార్థులు,

# పగలు నిద్రమత్తు, రాత్రి నిద్రలేమి

### ఇలాంటి వారు అప్రమత్తంగా ఉండాల్సిందే!
### నిద్రలేమి వల్ల పెరిగే హైబీపీ ముప్పు
### తాజా పరిశోధనలో వెల్లడి!





చాలామందికి పగటి పూట నిద్ర మత్తు ఆవహిస్తుంది. రాత్రివేళ నిద్ర పట్టక సతమతమవుతుంటారు. అయితే, ఇలాంటి వారు గుండె ఆరోగ్యం గురించి ఆలోచించాలంటున్నారు నిపుణులు. ఇవి రెండూ గలవారికి హైబీపీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తాజా అధ్యయనం సూచిస్తోంది. ఈ క్రమంలో పగటిపూట నిద్ర మత్తుకు, హైబీపీ మధ్య సంబంధం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం! పగటిపూట మరీ ఎక్కువగా నిద్రమత్తుతో ఇబ్బంది పడేవారికి హైబీపీ ముప్పు ఎక్కువగా ఉన్నట్లు పెన్ స్టేట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు గుర్తించారు. రాత్రిపూట పడుకున్నప్పుడు నిద్ర రావటానికి కనీసం 30 నిమిషాల కన్నా ఎక్కువ సమయం పట్టేవారికి ముప్పు మరింత పొంచి ఉంటున్నట్టూ ఈ అధ్యయనం పేర్కొంది. అంటే, ఇవి రెండూ కలిస్తే మరింత ప్రమాదకరమట. ఈ క్రమంలో నిద్రకూ హైబీపీకీ మధ్య సంబంధమేంటే, నిరంతరం పనిచేసే గుండె, రక్తనాళాల వ్యవస్థ కుదురుకోవటంలో నిద్ర కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, నిద్ర అస్తవ్యస్తమైతే, తగినంత నిద్ర లేకపోతే అవి సరిగా కుదురుకోవట. అందువల్ల నిద్ర తీరుతెన్నులు బీపీని ఎలా ప్రభావితం చేస్తాయో, దీని విషయంలో మనం చేయగలిగిందేంటో తెలుసుకొని ఉండటం మంచిదట.

**రాత్రిళ్లు తగ్గుతుంది :** రాత్రిళ్లు కంటి నిండా నిద్రపోయినప్పుడు సహజంగానే బీపీ తగ్గుతుంది. ఇది గుండె, రక్తనాళాలకు విశ్రాంతి ఇస్తుందట. తిరిగి కోలుకోవటానికి సమయం ఉంటుంది. రక్తనాళాలు, గుండె ఆరోగ్యంలో ఇదొక ముఖ్యమైన భాగం. అయితే, నిద్రకు భంగం కలిగినా, ఎంత సేపటికి నిద్ర పట్టకపోయినా బీపీ అంతగా తగ్గదని నిపుణులు చెబుతున్నారు. కొంతమందికి అసలే తగ్గకపోవచ్చుట. ఇది క్రమంగా హైబీపీకి దారితీస్తుందంటున్నారు. ఫలితంగా, గుండె జబ్బు ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

**శరీరం ఒత్తిడి స్థితిలో :** ప్రశాంతంగా నిద్రపోకపోతే శరీరానికి విశ్రాంతి లభించదు. దీన్నివల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీర్ఘకాలంలో నిద్రలేమి బారిన పడతారు. దీని మూలంగా గుండె వేగం, బీపీ పెరుగుతాయి. రోజురోజుకు శరీరం విశ్రాంతి తీసుకునే సమయంలోనూ ఇవి ఎక్కువగా ఉంటూ వస్తాయి. ఈ క్రమంలో దీర్ఘకాలంగా నిద్రలేమితో ఇబ్బంది పడుతున్నట్టయితే శరీరం ఎక్కువ సేపు ఉత్తేజిత స్థితిలోనే ఉండిపోతుంది. మున్ముందు ఇది బీపీ మీద గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.

**గురక తంటా :** కొన్నిసార్లు ఎంత సేపు పడుకున్నమన్నది కాదు, నిద్రపోయేటప్పుడు సాఫీగా శ్వాస ఆడకపోవటమూ సమస్య కావచ్చు. నిద్రలో కాసేపు శ్వాస ఆగేలా చేసే స్లీప్ అప్నియాకు హైబీపీకీ బలమైన సంబంధం ఉందంటున్నారు నిపుణులు. స్లీప్ అప్నియాలో శ్వాస ఆగినప్పుడు గట్టిగా గురక పెడుతూ తిరిగి శ్వాస తీసుకుంటుంటారట. ఇలా శ్వాస ఆగిన ప్రతిసారీ తాత్కాలికంగా బీపీ పెరుగుతుందని చెబుతున్నారు. ఇది గుండె మీద అదనపు భారం పడేలా చేస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో గట్టిగా గురకపెట్టడం, నిద్రపోతున్నప్పుడు శ్వాస తీసుకోవటానికి కష్టపడటం, పగటిపూట అతిగా నిస్సత్తువ వంటివి స్లీప్ అప్నియా ప్రధాన లక్షణాలు. దీన్ని గుర్తించి, చికిత్స తీసుకుంటే బీపీ చాలా వరకూ కంట్రోల్‌లోకి వస్తుంది.

**దీర్ఘకాల సవాళ్లు :** ఎప్పుడో అప్పుడు కాసేపు నిద్రను త్యాగం చేయటం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ, తరచూ నిద్ర తగ్గుతూ వస్తుంటే మాత్రం దీర్ఘకాలంలో విపరీత ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే పనిగా ఆరు గంటల కన్నా తక్కువ సేపు నిద్రపోయే వారికి హైబీపీ ముప్పు ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, నిద్రలేమితో హార్మోన్ల సమతుల్యత, జీవక్రియలు, శరీరం బీపీని నియంత్రించే తీరు దెబ్బతింటాయట. తద్వారా, గుండె ఆరోగ్యాన్ని కాపాడే పలు వ్యవస్థల మీదా నిద్ర ప్రభావం చూపుతుంది. అయితే, నిద్రలేమి పరిణామాలు వెంటనే కనిపించకపోవచ్చు. కానీ, దీర్ఘకాలంలో బాగా ఇబ్బంది పెడతాయని గమనించాలి.

**అలవాట్ల మీదా ప్రభావం :** మనం బాగా అలసిపోయినప్పుడు మన అలవాట్లూ మారతాయి. ఇది పరోక్షంగా బీపీని ప్రభావితం చేస్తుందంటున్నారు నిపుణులు. కంటి నిండా నిద్రలేనప్పుడు ఉప్పు, చక్కెరతో కూడిన చిరుతిళ్ల మీదికి ధ్యాస మళ్లుతుందని చెబుతున్నారు. ఏ పని చేయడానికి ఆసక్తి ఉండదు. మొత్తంగా మరింత ఒత్తిడికి గురవుతాము. ఇవ్వన్నీ బీపీ మీద ప్రభావం చూపుతాయట. వీటికి నిద్రే ప్రధాన కారణవుతుండటం గమనార్హం.

**చిన్న మార్పులైనా :** ప్రశాంతంగా నిద్రపోతే బీపీ అదుపులోకి వస్తుంది. చిన్నచిన్న మార్పులైనా పెద్ద ప్రభావమే చూపుతాయంటున్నారు నిపుణులు. రోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవటం అలవాటు చేసుకోవాలి. పడకగదిలో అనువైన వాతావరణం ఉండేలా చూసుకోవడం. మరి ముఖ్యంగా, నిద్రపోవడానికి ముందు కాఫీ తాగకపోవటం, డిజిటల్ తెరలకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు ఎంతో మేలు చేస్తాయట. ఈ క్రమంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి మరింత ఆచరణీయమైన, సమర్థమైన వ్యూహాల్లో నిద్ర సమస్యల పరిష్కారం ఒకటని గుర్తుంచుకోవాలి.

# కిడ్నీ ఫెయిల్యూర్ వార్నింగ్స్ - లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసా

### కిడ్నీ వ్యాధి లక్షణాలేంటి
### డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలంటే



రక్తం నుంచి వ్యర్థపదార్థాలను తొలగించడంతో పాటు శరీరంలోని ద్రవాలను సమతుల్యంగా ఉంచడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి కిడ్నీలు ఫెయిల్యూర్ కావడం వల్ల రోగాల బారిన పడడంతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందంటున్నారు నిపుణులు. అయితే, కిడ్నీ సమస్యను ముందుగానే గుర్తించడం వల్ల మరణం నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో కిడ్ని వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాంకిడ్నీ వ్యాధిని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ముఖ్యంగా, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి అయితే ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేకుండా కిడ్నీలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రారంభ సంకేతాలు సాధారణంగా ఉండటం వల్ల, వ్యాధి తీవ్రమై డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరమయ్యే వరకు చాలా మందికి తమకు ఈ సమస్య ఉన్నట్లు తెలియదట. ఈ క్రమంలో డయాబెటిస్, రక్తపోటు, జీవనశైలికి సంబంధించిన వ్యాధులు పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కిడ్నీల సమస్యల భారం వేగంగా పెరుగుతోందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. దీనిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమంటు న్నారు. అందుకు, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.రాత్రి సమయంలో తరచూ మూత్రవిసర్జన : కిడ్నీ వ్యాధికి సంబంధించిన ప్రారంభ సంకేతాల్లో తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం ఒకటని అష్ట్రం.బని పేర్కొంది. ముఖ్యంగా, రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి చాలాసార్లు మేల్కొంటునట్లయితే అది కిడ్నీ వ్యాధి లక్షణం కావచ్చనని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల్లోని ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రవిసర్జన చేయాలనే కోరిక పెరుగుతుందంటున్నారు. మరి ముఖ్యంగా, రాత్రిపూట ఎక్కువసార్లు నిద్రలేవాల్సి వస్తుందని వివరిస్తున్నారు.

**పాదాలు లేదా కాళ్లలో వాపు :** మూత్రపిండాల వైఫల్య లక్షణాల్లో చేతులు, చీలమండలు లేదా ముఖం చుట్టూ వాపు వస్తుందని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఅఅఅఎ పేర్కొంది. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు అవి అదనపు సోడియం ద్రవాన్ని, నీరును ఫిల్టర్ చేయలేవని నిపుణులు చెబుతున్నారు. ఇది క్రమంగా ద్రవ నిలుపుదలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా, పాదాలు లేదా కాళ్లలో వాపు వస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా, దిగువ భాగాల్లో బూట్లు లేదా సాక్స్ వేసుకునే ప్రదేశంలో సాధారణంగా కంటే గట్టిగా ఉన్నట్లు మీకు అనిపిస్తే అది కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని సూచిస్తున్నారు.

**మూత్రంలో రక్తం :** మూత్రంలో రక్తం కనిపించడం అనేది కిడ్నీలు దెబ్బతిన్నాయనడానికి తీవ్రమైన సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రంలో రక్తం వస్తే మూత్ర నాళానికి నష్టం జరిగిందని చెబుతున్నారు. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ లేదా తీవ్రమైన కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మూత్రం గులాబీ, ఎరుపు లేదా గోధుమ రంగు లేదా రక్తం గడ్డకట్టడాన్ని గమనించినట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్‌ను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. మూత్రంలో రక్తం అనేది కిడ్నీ వ్యాధికి అత్యంత ఆందోళనకరమైన హెచ్చరిక సంకేతాల్లో ఒకటని పేర్కొంది.

**నురుగతో కూడిన మూత్రం :** నురుగుతో కూడిన మూత్రం రావడాన్ని ప్రోటీన్యూరియా అంటారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు ప్రోటీన్‌లను సమర్థంగా ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు మాత్రమే ఇలా జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా, అల్బుమిన్ వంటి ప్రోటీన్లు మూత్రంలోకి లీక్ అవుతాయని, దీనివల్ల మూత్రంలో నురుగు ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు.

**శ్వాస ఆడకపోవడం :** కిడ్నీ వ్యాధి వల్ల ఊపిరితిత్తుల్లో ద్రవాలు పేరుకుపోవడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో శ్వాస ఆడకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. ఇది కిడ్నీ వ్యాధి చివరి దశలో ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు. కానీ, కొందరిలో ఈ సమస్య ప్రారంభ దశల్లో కూడా సంభవించవచ్చని తెలియజేస్తున్నారు. శరీరం నుంచి వ్యర్థాలు, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయలేకపోతే అవి ఊపిరితిత్తుల్లో పేరుకుపోతాయని, దీని వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని పేర్కొంది. ముఖ్యంగా, విశ్రాంతి తీసుకునేటప్పుడు లేదా పడుకునేటప్పుడు శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉంటే వీలైనంత త్వరగా డాక్టర్‌ను సంప్రదించడం మంచిదట.

**నిరంతర అలసట, బలహీనత :** అలసట అనేక అనారోగ్య పరిస్థితులకు సాధారణ లక్షణం. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు శరీరం వ్యర్థ, విష పదార్థాలతో నిండిపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, ఒంట్లో శక్తి లేకపోవడం, అలసటకు దారి తీస్తుందంటున్నారు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా నిరంతర అలసటగా అనిపిస్తే కిడ్నీ వ్యర్థాలను సమర్థవంతంగా ఫిల్టర్ చేయడం లేదని అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నారు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్ దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా



పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి త్రాగాలి వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్
# నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ా, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరెన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్
దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..
ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే మందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలీ. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.

# 'క్రెడిట్ స్కోర్' తక్కువగా ఉందా ఇలాంటి ప్రత్యామ్నాయ మార్గాల్లో ఈజీగా లోన్స్

**క్రెడిట్ హిస్టరీ లేకున్నా 'రుణాలు' తీసుకునే ముందు ఈ విషయాలు తెలుసుకోవడం మంచిదంటున్న నిపుణులు**




ప్రస్తుతం బ్యాంకులు, రుణ సంస్థల నుంచి ఎలాంటి లోన్ కావాలన్నా ముందుగా 'క్రెడిట్ స్కోర్' చూస్తున్నాయి. క్రెడిట్ హిస్టరీ బాగుంటేనే రుణాలు ఇస్తున్నాయి. అయితే, యువ దరఖాస్తుదారుల్లో చాలా మందికి క్రెడిట్ హిస్టరీ ఉండదు. ఈ క్రమంలోనే తమకు క్రెడిట్ స్కోర్ లేదని లోన్ రాదని డిసైడ్ అయిపోతారు కొంతమంది. కానీ, మీకు తెలుసా క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నా "లోన్" పొందడానికి అవకాశాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా కొన్ని ప్రత్యామ్నాయ మార్గాలు ఫాలో అవ్వడం ద్వారా అటు క్రెడిట్ హిస్టరీని మెరుగుపరచుకోవడంతో పాటు ఇటు రుణాలను పొందవచ్చంటున్నారు. మరి, ఆ మార్గాలేంటో ఇప్పుడు చూద్దాం.డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫాంలు బ్యాంకులు తక్కువ క్రెడిట్ స్కోర్ కారణంగా లోన్ తీసుకునే వారి అభ్యర్థనలను రిజెక్ట్ చేస్తే, వారు డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫాంలు, ౡ2౯ రుణ సంస్థలను ఆశ్రయించవచ్చంటున్నారు నిపుణులు. ఇవి తక్కువ క్రెడిట్ స్కోరు ఉన్నవారికి లేదా అసలు క్రెడిట్ స్కోరు లేని వారికీ రుణాలు అందిస్తాయి. ఝుంప్ట్రజు, ఝుతీశ్రీఖ్రుశ్రీఝుతీఎ, వీశీఅవఎ ఎఱవ్మ, ౡఝుమావఅంవ, వీశీఅవఝుజూ, ఋవవతీు వంటివి ఉన్నాయి. ఈ ఫిన్-టెక్ కంపెనీలు మొబైల్ యాప్ ఆధారిత లోన్ ప్లాట్‌ఫాంలను కలిగి ఉన్నాయి. ఇవి ఉద్యోగులకు ఎక్కడైనా, ఎప్పుడైనా నిమిషాల వ్యవధిలో లోన్ తీసుకోవడానికి వీలు కల్పిస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఈ లోన్స్ యువ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకున్నవని చెప్పవచ్చు.నార్మల్‌గా 700 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోరును మెరుగైనదిగా చెబుతుంటారు. క్రెడిట్ స్కోరు అనేది ఒక వ్యక్తి తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన అంశం. అయినప్పటికీ, అది ఒక వ్యక్తికి సంబంధించిన మొత్తం రుణ అర్హతను ప్రతిబింబించడానికి సరిపోదంటున్నారు నిపుణులు. సాధారణంగా, సంప్రదాయ లోన్ కంపెనీలు కేవలం క్రెడిట్ స్కోరుపై మాత్రమే దృష్టి పెడతాయి. కానీ, లోన్ దరఖాస్తుదారుడికి సంబంధించిన పరిస్థితిని నిర్ధారించడానికి డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫాంలు సంప్రదాయ, ఇతర డేటా పాయింట్లను కూడా పరిగణనలోకి తీసుకుంటాయని చెబుతున్నారు.పీర్-టు-పీర్ లెండింగ్ పీర్-టు-పీర్ లెండింగ్ ప్లాట్‌ఫాంలు వ్యక్తిగత రుణ దరఖాస్తుదారులను నేరుగా లోన్స్ ఇచ్చే వారితో కలుపుతాయి. అలాగే, సంప్రదాయ రుణ సంస్థల ప్రమేయం లేకుండా, డబ్బు ఉన్న వ్యక్తులు ద్వారా అవసరమైన వారికి లోన్స్ ఇచ్చేందుకు ఇవి ఒక వేదికను క్రియేట్ చేస్తాయి. అయితే, దరఖాస్తుదారులు ఇలాంటి ప్లాట్‌ఫాంను సెలెక్ట్ చేసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఆర్‌బీఐ వీటిలో కొన్నింటిపై గత ఏడాది జరిగిన పరిశీలనలో కఠిన చర్యలు తీసుకుందని గుర్తుంచుకోవాలి. అందుకే, మీరు ఎలాంటి ప్లాట్‌ఫాంలు పారదర్శకత వహిస్తున్నాయో తప్పక చెక్ చేసుకోవాలి. ఈ రుణ ప్రక్రియ అనేది కాగిత రహితంగా, వేగంగా ఉంటుంది. ప్రతీది ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. కొన్ని ప్లాట్‌ఫాంలు 24 నుంచి 48 గంటలలోపు డబ్బులను పంపిణీ చేస్తాయి. అయితే, ఇందులో వడ్డీ ఎక్కువగా ఉండే ఛాన్స్ ఉందంటున్నారు.పీఎఫ్ ఖాతాకు "నామినీ" యాడ్ చేశారా లేదంటే ప్రయోజనాలు నష్టపోతారు రుణ సంస్థలు ప్రస్తుతం బ్యాంకులు సేవలు అందించని విభాగానికి సేవ చేయడానికి ముందుకు వస్తున్నాయి. లెండ్‌బాక్స్, ఫెయిర్‌సెంట్, ఐ-లెండ్, ఐ2ఐఫండింగ్, లెన్‌డెన్‌క్లబ్ వంటి కంపెనీలతో సహా అనేక రుణ సంస్థలు లోన్స్ ఇచ్చేవారిలో ఉన్నాయి. లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులను, ఆర్థిక సహాయం కోరుకునే వారితో ఈ ప్లాట్‌ఫాంలు కలుపుతాయి. రిస్క్ అంచనా కోసం వారూ ప్రత్యామ్నాయ క్రెడిట్ స్కోరింగ్ పద్ధతులను యూజ్ చేస్తారు. ఈ ఫిన్-టెక్ సంస్థలు లోన్స్ వేగంగా పంపిణీ చేస్తున్నప్పటికీ, వాటి రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. వడ్డీ రేటు 11.99 నుంచి 36 శాతం మధ్య ఉంటుందంటున్నారు నిపుణులు. సాధారణంగా నెలకు రూ.30వేల వరకు ఆదాయం ఉండి, 700 కంటే తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్న రుణ దరఖాస్తుదారుల నుంచి ఎక్కువ వడ్డీ రేట్లు వసూలు చేస్తాయని చెబుతున్నారు. ఎన్‌బీఎఫ్‌సీలు, ఫిన్‌టెక్ రుణ సంస్థలు బ్యాంకులతో పోల్చి చూసుకుంటే ఫిన్‌టెక్ రుణ సంస్థలు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు లోన్స్ ఇచ్చే విషయంలో కొంత సరళంగా ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. ఈ కంపెనీలు మీ వ్యక్తిగత ప్రొఫైల్‌ను అంచనా వేయడానికి మీ ఆదాయ మార్గాలు, ఖర్చు చేసే అలవాట్లు, ఉద్యోగ వివరాలు వంటి ప్రత్యామ్నాయ డేటాను యూజ్ చేస్తాయి. ఈ సంస్థలు చాలా వరకు వేగవంతమైనవి, వినియోగదారులకు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే సేవలు అందిస్తాయి. ఇవి క్రెడిట్ స్కోరు లేని వ్యక్తులకు చాలా బాగా ఉపయోగపడతాయంటున్నారు. ఇలాంటి కంపెనీల్లో లోన్స్ తీసుకునేటప్పుడు మెరుగైన పారదర్శకత, ఆర్‌బీఐ నియంత్రణలో ఉన్న సంస్థలను ఎంచుకోవడం బెటర్ అని సూచిస్తున్నారు నిపుణులు.

# బంగారం, రియల్ ఎస్టేట్' పెట్టుబడి పెట్టడానికి ఉత్తమ మార్గాలు ఏంటి

**కొత్తగా 'పెట్టుబడి' పెట్టే ఆలోచనలో ఉన్నారా నిపుణులు చెప్తున్న రిస్క్ తక్కువ, రాబడి ఎక్కువ సూత్రాలివే**



నేటి రోజుల్లో ఎంత సంపాదించినా భవిష్యత్తు అవసరాల కోసం ఎంతోకొంత పొదుపు చేయాలనుకుంటున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది తమకు వచ్చే ఆదాయంలో కొంత డబ్బును పెట్టుబడిగా పెట్టాలని ఆలోచిస్తున్నారు. అయితే, ఎక్కువ మందికి దేంట్లో ఇన్వెస్ట్ చేస్తే రిస్క్ ఉండదో తెలియక నష్టపోతుంటారు. తీరా పెట్టుబడి పెట్టాక సరైనది ఎంచుకోలేదని బాధపడుతుంటారు. అందుకే, రిస్క్ లేకుండా దీర్ఘకాలంలో మంచి ప్రయోజనాలను అందించే దానిలో ఇన్వెస్ట్ చేయడం మంచిదంటున్నారు నిపుణులు. మరి, మీరూ కొత్తగా పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా ఇందుకు ఎన్ని మార్గాలున్నాయి దేంట్లో పొదుపు చేస్తే మంచిది వంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఫిక్స్‌డ్ డిపాజిట్ బ్యాంకులో నిర్ణీత కాలానికి డబ్బు జమ చేయొచ్చు. ముందే నిర్ణయించిన వడ్డీని కలిపి బ్యాంకులు చెల్లిస్తాయి. రిస్కు చాలా తక్కువ. స్వల్ప, మధ్యకాల పెట్టుబడులకు ఎఫ్‌డీలు అనుకూలంగా ఉంటాయని చెబుతున్నారు నిపుణులు.రికరింగ్ డిపాజిట్ స్వల్ప వ్యవధి, తాత్కాలిక అవసరాల కోసం రికరింగ్ డిపాజిట్ విధానం అనువైనదిగా చెబుతున్నారు. ప్రతి నెలా ఒకే మొత్తాన్ని జమ చేస్తూ వెళ్లాలి. గడువు ముగిసిన తర్వాత బ్యాంకులు ఆ మొత్తానికి వడ్డీ కలిపి తిరిగి ఇస్తాయంటున్నారు.స్టాక్ మార్కెట్ స్టాక్‌మార్కెట్‌లో కంపెనీల షేర్లను కొనుగోలు చేయాలి. కంపెనీ అభివృద్ధి చెందితే షేర్ ధర పెరిగి లాభం వస్తుంది. డివిడెంట్ రూపంలోనూ ఆదాయం లభిస్తుంది. ఇందులో రిస్క్ చాలా ఎక్కువ. కానీ, దీర్ఘకాలంలో రాబడి ఉంటుందని సూచిస్తున్నారు.మ్యూచువల్ ఫండ్స్ మ్యూచువల్ ఫండ్ మేనేజర్లు మీ డబ్బును షేర్లు, బాండ్లలో పెట్టుబడిగా పెడతారు. ఒకేసారి లేదా సిప్' రూపంలో పెట్టుబడి పెట్టొచ్చు. షేర్ల ధరలు పెరిగినప్పుడు లాభాలు వస్తాయి. రిస్క్ మధ్యస్థం నుంచి భారీగా ఉంటుందని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు.బాండ్లు ప్రభుత్వం లేదా కంపెనీలకు అప్పు ఇచ్చినట్లే. వాటికి డబ్బు చెల్లించి బాండ్లు కొనుగోలు చేస్తే నిర్ణీత కాలానికి వడ్డీ చెల్లిస్తారు. గడువు ముగిసిన తర్వాత అసలు తిరిగి వస్తుందంటున్నారు. షేర్లతో పోలిస్తే ఇందులో రిస్కు తక్కువగానే ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు."క్రెడిట్ కార్డు" వాడుతున్నారా - ఈ "ఐదు" పొరపాట్లు చేస్తే భారీగా నష్టపోతారు జాగ్రత్త పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్) ఇది కేంద్ర ప్రభుత్వ దీర్ఘకాల పొదుపు పథకం. ఇందులో సంవత్సరానికి రూ.500 నుంచి రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. గడువు ముగిశాక వడ్డీతో పాటు అసలు చెల్లిస్తారు. దీనికి ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది. రిస్కు లేదు.నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) 18 ఏళ్ల నుంచి 85 ఏళ్ల వయసున్న వారు ఈ స్కీమ్‌లో చేరొచ్చు. ఇందులో పెట్టిన పెట్టుబడి షేర్లు, బాండ్లలో మదుపు చేస్తారు. మార్కెట్ పనితీరుపై రాబడి ఆధారపడి ఉంటుంది. ఆదాయ పన్ను మినహాయింపు ఉంది.బంగారం గోల్డ్ రేటు రోజు రోజుకి పెరుగుతోంది. దీంతో డబ్బును బంగారు నగలు, బార్‌లు, డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్ రూపంలో పెట్టుబడి పెట్టొచ్చు. ధరలు మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి, కొంత రిస్కు ఉంటుందని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు.రియల్ ఎస్టేట్ భూమి విలువ ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. అందుకే, స్థలాలు, ఇళ్లు, కమర్షియల్ ప్రాపర్టీలు కొనుగోలు చేయొచ్చు. అద్దె ద్వారా ఆస్తి విలువ పెరిగినప్పుడు అమ్మి ఆదాయం పొందవచ్చు. దీనికి పెద్ద మొత్తంలో పెట్టుబడి అవసరం.ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ స్టాక్ మార్కెట్లో షేర్లలాగే క్రయవిక్రయాలు చేసుకునే సాధనం. దీని ద్వారా అనేక కంపెనీల్లో పరోక్షంగా పెట్టుబడి పెట్టొచ్చు. లాభం వచ్చినప్పుడు విక్రయించుకోవచ్చు. దీని నిర్వహణ ఖర్చు కాస్త తక్కువగానే ఉంటుందని చెబుతున్నారు.రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ ఈ సంస్థలు మదుపర్ల నుంచి డబ్బు తీసుకుని పెద్ద పెద్ద కమర్షియల్ బిల్డింగులు, నిర్మాణ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతాయి. ఈ తర్వాత వాటి ఆదాయంలో భాగస్వామ్యం లేదా అద్దెల ద్వారా రాబడి లభిస్తుందంటున్నారు నిపుణులు.

# డోర్లలో పొంచి ఉన్న ముప్పు టెస్లా సహా 40 లక్షల ఎలక్ట్రిక్ కార్లు వెనక్కి

**డోర్ హ్యాండిల్స్‌లో భద్రతా లోపాలే ప్రధాన కారణం**

**29.8 లక్షల వాహనాలను వెనక్కి రప్పిస్తున్న టెస్లా**

**3.9 లక్షలకు పైగా కార్లను రీకాల్ చేసిన షియోమీ**

**లీప్‌మోటార్ 3.7 లక్షలకు పైగా వాహనాలు వెనక్కి**



భద్రతా లోపాల కారణంగా టెస్లా సహా పలు చైనా కార్ల తయారీ సంస్థలు భారీ సంఖ్యలో వాహనాలను వెనక్కి పిలుస్తున్నాయి. ప్రధానంగా కార్ల డోర్ హ్యాండిల్స్‌కు సంబంధించిన సమస్యలే ఇందుకు కారణం. మొత్తంగా 40 లక్షలకు పైగా వాహనాలపై రీకాల్ ప్రభావం పడుతోంది.చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ ప్రకారం.. టెస్లా చైనాలో తయారు చేసినవి, దిగుమతి చేసుకున్నవి కలిపి సుమారు 29.8 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను రీకాల్ చేస్తోంది. ఇందులో మోడల్ 3, మోడల్ వై, మోడల్ ఎక్స్, మోడల్ ఎస్ ఉన్నాయి.తీవ్రమైన ప్రమాదం జరిగి విద్యుత్ వ్యవస్థ పనిచేయకపోతే డోర్ హ్యాండిల్స్ సరిగా స్పందించకపోవచ్చని చైనా నియంత్రణ సంస్థ తెలిపింది. దీంతో కారులో ఉన్నవారు త్వరగా బయటకు రావడం కష్టమవుతుందని పేర్కొంది. బయట ఉన్న రక్షణ సిబ్బంది కారులోకి చేరడానికీ ఇబ్బంది ఎదురయ్యే ప్రమాదం ఉందని వివరించింది.ఈ ఏడాది చైనాలో ఇదే అతిపెద్ద వాహనాల రీకాల్‌గా అక్కడి మీడియా పేర్కొంది. డోర్ హ్యాండిల్స్‌పై చైనా ఇటీవలే దృష్టి పెంచింది. వచ్చే ఏడాది నుంచి కొత్త వాహనాల్లో ఇలాంటి హ్యాండిల్స్‌ను నిషేధించనున్నట్లు ఫిబ్రవరిలో ప్రకటించింది.టెస్లాతో పాటు షియోమీ 3.9 లక్షలకు పైగా వాహనాలను వెనక్కి పిలుస్తోంది. లీప్‌మోటార్ 3.7 లక్షలకు పైగా కార్లను రీకాల్ చేస్తోంది. గీలీ, ఎక్స్‌పెంగ్ సహా మరికొన్ని చైనా సంస్థలు కూడా వాహనాలను వెనక్కి పిలుస్తున్నాయి.రీకాల్ అనేది ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమ ఎదుగుదలలో సహజమైన దశ అని చైనా ప్యాసింజర్ కార్ అసోసియేషన్ అధిపతి కుయ్ డోంగ్షు పేర్కొన్నారు. డిజైన్ కంటే భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. టెస్లా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ల ద్వారా సమస్యను తగ్గించనుంది.

# చెక్ బుక్‌లపై కొత్త రూల్స్ మీ పాత చెక్ ఇక చెల్లదా


**చెక్ మోసాల నివారణకు బ్యాంకుల్లో కొత్త భద్రతా ప్రమాణాలు**

**'ఆల్ఫాన్యూమరిక్ కోడ్'తో కొత్త సిరీస్ చెక్ బుక్‌ల జారీ**

**పాత చెక్ బుక్‌ల మార్పుపై బ్యాంకులను సంప్రదించాలని సూచన**

**డిసెంబర్ 31 డెడ్‌లైన్‌పై వస్తున్న వార్తలు అన్ని బ్యాంకులకు వర్తించని వైనం**

**అధిక విలువ గల లావాదేవీలకు ఇప్పటికీ చెక్కుల వినియోగం తప్పనిసరి**



మీరు ఇప్పటికీ బ్యాంకింగ్ లావాదేవీల కోసం చెక్కులను వాడుతున్నారా అయితే, మీ చెక్ బుక్‌లో కొత్త భద్రతా ఫీచర్లు ఉన్నాయో లేదో ఒకసారి సరిచూసుకోవడం చాలా అవసరం. చెక్ మోసాలను అరికట్టి, లావాదేవీల భద్రతను పెంచే లక్ష్యంతో బ్యాంకులు సరికొత్త చెక్ బుక్‌లను జారీ చేస్తున్నాయి. వీటిలో 'ఆల్ఫాన్యూమరిక్ కోడ్' అనే ప్రత్యేకమైన భద్రతా ఫీచర్‌ను జోడిస్తున్నాయి.భద్రత కోసమే కొత్త చెక్ బుక్‌లు ఇటీవల బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) వంటి పలు బ్యాంకులు తమ చెక్కులపై ఆల్ఫాన్యూమరిక్ కోడ్‌ను ప్రవేశపెట్టాయి. పాత చెక్ బుక్‌ల స్థానంలో ఈ కొత్త సిరీస్ చెక్ బుక్‌లను తీసుకోవాలని తమ ఖాతాదారులకు సూచిస్తున్నాయి. అక్షరాలు, అంకెల కలయికతో ఉండే ఈ కోడ్, చెక్కులను క్లియరింగ్ సమయంలో సులభంగా గుర్తించి, ధ్రువీకరించడానికి సహాయపడుతుంది. తద్వారా నకిలీ లేదా ట్యాంపరింగ్ చేసిన చెక్కుల ద్వారా జరిగే మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని బ్యాంకులు భావిస్తున్నాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా 'చెక్ ట్రంకేషన్ సిస్టమ్' (సీటీఎస్) ద్వారా చెక్ క్లియరింగ్ వ్యవస్థను వేగవంతం, పటిష్ఠం చేస్తోంది. ఈ విధానంలో చెక్ భౌతికంగా కాకుండా, దాని ఎలక్ట్రానిక్ ఇమేజ్ ద్వారా క్లియరింగ్ జరుగుతుంది. దీంతో సమయం ఆదా అవ్వడంతో పాటు భద్రత కూడా పెరుగుతుంది.డిసెంబర్ 31 గడువు నిజమేనా కొన్ని రకాల పాత చెక్కులకు, ముఖ్యంగా రూ. 50,000 లేదా అంతకంటే ఎక్కువ విలువైన వాటికి 2026 డిసెంబర్ 31 చివరి గడువు అంటూ కొన్ని నివేదికలు వస్తున్నాయి. అయితే, ఇది అన్ని బ్యాంకులకు వర్తించే ఆర్‌బీఐ అధికారిక గడువు కాదని వినియోగదారులు గమనించాలి. ప్రతి బ్యాంకుకు దాని సొంత నిబంధనలు ఉండవచ్చు. కాబట్టి, మీ పాత చెక్ బుక్ చెల్లుబాటు అవుతుందో లేదో తెలుసుకోవడానికి, మీ బ్యాంకు అధికారిక వెబ్‌సైట్‌ను చూడటం లేదా నేరుగా బ్రాంచ్‌ను సంప్రదించడం ఉత్తమమైన మార్గం.ఖాతాదారులు ఏం చేయాలిముఖ్యంగా వ్యాపారం, ఆస్తుల కొనుగోలు, రుణాలు వంటి అధిక విలువ కలిగిన చెల్లింపులు చేసేవారు తమ బ్యాంకు సూచనలను తప్పక పాటించాలి. మీ పాత చెక్ బుక్‌ను మార్చుకోవాలని బ్యాంకు సూచిస్తే, తదుపరి లావాదేవీకి ముందే ఆ పని పూర్తి చేయడం మంచిది. కొత్త చెక్ బుక్ ఖరీదు బ్యాంకును, ఖాతా రకాన్ని బట్టి మారుతుంది. ఉదాహరణకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవింగ్స్ ఖాతాదారులకు ఒక ఆర్థిక సంవత్సరంలో 25 చెక్ లీఫ్‌లను ఉచితంగా అందిస్తుంది. అదనపు చెక్కులకు సేవా ఛార్జీలు వర్తిస్తాయి.డిజిటల్ చెల్లింపులు పెరిగినప్పటికీ, లావాదేవీలకు పక్కా రికార్డు ఉండటం కోసం చాలామంది ఇప్పటికీ చెక్కులనే వినియోగిస్తున్నారు. చెక్కుపై రాసిన తేదీ నుంచి మూడు నెలల వరకు మాత్రమే అది చెల్లుబాటులో ఉంటుంది. ఒకవేళ చెక్ బౌన్స్ అయితే, 'నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్-1881'లోని సెక్షన్ 138 ప్రకారం చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి, చెక్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిది.

## బెంగళూరు ప్రయాణికులకు గుడ్‌న్యూస్ భారీగా తగ్గిన ఎయిర్‌పోర్ట్ ఫీజు

**బెంగళూరు ఎయిర్‌పోర్ట్ యూజర్ డెవలప్‌మెంట్ ఫీజు భారీగా తగ్గింపు**

**సెప్టెంబర్ 1 నుంచి కొత్త చార్జీలు అమల్లోకి**

**దేశీయ ప్రయాణికులకు డిపార్చర్ ఫీజు రూ. 550 నుంచి రూ.300కి కట్**

**తొలిసారిగా వచ్చిన ప్రయాణికులపై కూడా కొత్తగా ఫీజు విధింపు**



**అంతర్జాతీయ ప్రయాణికులకు ఫీజు రూ.1,500 నుంచి రూ.997కి తగ్గింపు**

బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రయాణించే వారికి శుభవార్త. ఎయిర్‌పోర్ట్ యూజర్ డెవలప్‌మెంట్ ఫీజు (యూడీఎఫ్)ను ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఈఆర్ఏ) భారీగా తగ్గించింది. ఈ కొత్త రేట్లు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు ఐదేళ్ల కాలానికి (2026 ఏప్రిల్ – 2031 మార్చి) కొత్త టారిఫ్ ఆర్డర్‌ను విడుదల చేసింది. ఈసారి తొలిసారిగా విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికులపై కూడా ఫీజు విధించడం గమనార్హం.తాజా సవరణ ప్రకారం, దేశీయ విమానాల్లో బయలుదేరే ప్రయాణికులు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ. 550 స్థానంలో ఇకపై రూ. 300 చెల్లిస్తే సరిపోతుంది. అంటే, దాదాపు 45 శాతం మేర ఫీజు తగ్గింది. అంతర్జాతీయ ప్రయాణికులకు ఈ ఫీజు రూ. 1,500 నుంచి రూ. 997కు తగ్గింది. ఇది సుమారు 34 శాతం తక్కువ. మరోవైపు, బెంగళూరుకు వచ్చే దేశీయ ప్రయాణికులు రూ. 125, అంతర్జాతీయ ప్రయాణికులు రూ. 426 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు వచ్చిన ప్రయాణికులపై ఎలాంటి ఫీజు లేదు.ఈ మార్పులతో, బెంగళూరు నుంచి రానుపోను ప్రయాణించే దేశీయ ప్రయాణికుడు మొత్తం రూ. 425 (వెళ్లేటప్పుడు రూ. 300 ం వచ్చేటప్పుడు రూ. 125) చెల్లిస్తారు. గతంలో ఇది వెళ్లేటప్పుడు రూ. 550గా ఉండేది. ఈ ఫీజును విమాన టికెట్ ధరలోనే కలిపి వసూలు చేస్తారు. రెండేళ్లలోపు పిల్లలు, దౌత్య పాస్‌పోర్ట్ హోల్డర్లు, విధి నిర్వహణలో ఉన్న విమాన సిబ్బందికి ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. దేశీయ విమానయానాన్ని ప్రోత్సహించేందుకే ఈ ఫీజులను తగ్గించినట్లు ఏఈఆర్ఏ తెలిపింది. ఎయిర్‌పోర్ట్‌లో 84 శాతం మంది దేశీయ ప్రయాణికులే ఉండటం దీనికి ప్రధాన కారణంగా పేర్కొంది.

## బిట్‌కాయిన్ దూకుడు 80 వేల డాలర్లకు చేరువలో

**వారంలో 24.5 శాతం లాభపడ్డ బిట్‌కాయిన్**

**2023 తర్వాత ఇదే అతిపెద్ద వారపు ర్యాలీ**

**అమెరికా బాండ్ బైబ్యాక్ ప్రకటనతో క్రిప్టోకు ఊతం**



**షార్ట్ పొజిషన్ల లిక్విడేషన్‌తో మరింత పెరిగిన ధర**

**బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల్లోకి బిలియన్ డాలర్లకుపైగా నిధులు**

క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ భారీగా పుంజుకుంది. శనివారం ఉదయం 9.10 గంటలకు 78,588 డాలర్ల వద్ద ట్రేడైంది. గత 24 గంటల్లో గరిష్ఠంగా 4.8 శాతం పెరిగింది. గత వారం రోజుల్లో 24.5 శాతం లాభపడింది. 2023 మార్చి తర్వాత ఇదే అత్యంత బలమైన వారపు ర్యాలీగా నిలిచింది.అమెరికా ట్రెజరీ దీర్ఘకాలిక బాండ్ల బైబ్యాక్‌లను రెట్టింపు చేయనున్నట్లు ప్రకటించడం బిట్‌కాయిన్ జోరుకు ప్రధాన కారణాల్లో ఒకటిగా మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ప్రకటనతో దీర్ఘకాలిక బాండ్ రాబడులు తగ్గాయి. మార్కెట్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి పెరిగింది.బిట్‌కాయిన్ ధర పెరగడంతో పతనాన్ని అంచనా వేసి తీసుకున్న భారీ షార్ట్ పొజిషన్లు లిక్విడేట్ అయ్యాయి. దీంతో క్రిప్టో ధర మరింత వేగంగా పెరిగింది. మరోవైపు బంగారం ధర కూడా మే తర్వాత గరిష్ఠ స్థాయికి చేరింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో సంస్థల ప్రతినిధులతో సమావేశం కావడం కూడా మార్కెట్‌కు సానుకూల సంకేతంగా మారింది. అమెరికాలో నమోదైన స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల్లోకి సంస్థాగత పెట్టుబడులు మళ్లీ పెరిగాయి. 13 ఈటీఎఫ్‌ల్లోకి ఈ వారం ఇప్పటివరకు బిలియన్ డాలర్లకు పైగా నిధులు వచ్చాయి.2025 అక్టోబర్‌లో బిట్‌కాయిన్ దాదాపు 1,26,000 డాలర్ల గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత భారీ పతనం నమోదైంది. 2026 జూన్ చివర్లో 58,642 డాలర్లకు పడిపోయింది. ప్రస్తుతం 80 వేల డాలర్లకు చేరువగా దూసుకెళుతోంది.

## స్వల్పంగా పెరిగిన పసిడి ధర తెలుగు రాష్ట్రాల్లో రేట్లు

**తెలుగు రాష్ట్రాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,60,490**

**22 క్యారెట్ల పసిడి ధర రూ.1,47,110గా నమోదు**

**కిలో వెండి ధర రూ.100 పెరిగి రూ.2,65,100కి చేరిక**

బంగారం ధరలు మరోసారి స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావం పసిడి ధరలపై స్పష్టంగా కనిపిస్తోంది. దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు పుంజుకోగా, వెండి కూడా అదే బాటలో పయనించింది. కిలో వెండి ధర సుమారు రూ.100 మేర పెరిగింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,60,490గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,47,110గా నమోదైంది. ఇదే సమయంలో 18 క్యారెట్ల పసిడి ధర రూ.1,20,370 వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ.100 పెరిగి రూ.2,65,100కి చేరింది.దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ పసిడి ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు చోటుచేసుకున్నాయి. చెన్నై, ముంబై, కోల్‌కతా, కేరళ రాష్ట్రాల్లో ధరలు దాదాపు హైదరాబాద్ తరహాలోనే ఉన్నాయి. అయితే ఢిల్లీలో మాత్రం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,60,640గా, 22 క్యారెట్ల ధర రూ.1,47,260గా కొంచెం అధికంగా




నమోదైంది.

## ఎరగనున్న టాటా కార్ల ధరలు సెప్టెంబరు 1 నుంచి కొత్త రేట్లు

టాటా కారు కొనాలని చూస్తున్నారా అయితే త్వరపడాల్సిందే. సెప్టెంబర్ 1 నుంచి టాటా మోటార్స్ ప్యాసింజర్ కార్లు, ఎస్‌యూవీల ధరలు పెరగనున్నాయి. గరిష్ఠంగా రూ.25 వేల వరకు ధరలు పెంచుతున్నట్లు కంపెనీ శుక్రవారం ప్రకటించింది.ఈ ధరల పెంపు పెట్రోల్, డీజిల్ కార్లతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలకూ వర్తించనుంది. అయితే అన్ని మోడళ్లపై ఒకేలా రూ.25 వేల పెంపు ఉండదు. కారు, వేరియంట్‌ను బట్టి పెంపు మారుతుంది.ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం, ద్రవ్యోల్బణం కొనసాగుతుండటంతో ధరలు పెంచాల్సి వస్తోందని టాటా మోటార్స్ తెలిపింది. పెరిగిన ఖర్చుల్లో కొంత భాగాన్ని తామే భరిస్తున్నామని పేర్కొంది. మిగిలిన భారాన్ని కొంత మేర వినియోగదారులపైకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది.ఏ మోడల్‌పై గరిష్ఠంగా రూ.25 వేల పెంపు ఉంటుందన్న వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. మోడల్, వేరియంట్‌ను బట్టి తుది ధర మారనుంది.కొత్త ధరలు 2026 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. టాటా కారు కొనుగోలు చేయాలనుకునేవారు ఆ తేదీకి ముందు బుక్ చేసుకుంటే ప్రస్తుత ధరతో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. అయితే బుకింగ్,


వార్త వేకువ

మంగళవారం 25 - 08 - 2026

# మధుబాలగా మారేందుకు?

బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ప్రకటించిన నాటినుంచీ.. మధుబాలగా మెప్పించే హీరోయిన్ ఎవరు? అనే ప్రశ్న బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ పాత్రలో ఫలానా హీరోయిన్ నటించనున్నదంటూ పలు హీరోయిన్ల పేర్లు కూడా వినిపించాయి. అయితే.. చివరకు మధుబాల పాత్రకు 'దురంధర్' బ్యూటీ సారా అర్జున్‌ని ఎంపిక చేసినట్టు సమాచారం. నటన, హావభావాలు, డ్యాన్స్ మూమెంట్స్, శరీరక భాష.. ఇలా అన్ని విషయాల్లోనూ మధుబాలను తలపించేందుకు సారా కఠినంగా శ్రమిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటున్నదట. సంజయ్‌లీలా భన్సాలీ సినిమాలు ఎంత గ్రాండియర్‌గా ఉంటాయో తెలిసిందే. ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తుండగా, జస్మీత్ కె.రీన్ దర్శకత్వం వహిస్తున్నారు.






# ఇంటర్వెల్ బ్యాంగ్ భాగ్యనగరంలో?

'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్. తన గత చిత్రాలకు భిన్నంగా, వైవిధ్యమైన కథ, కథనాలతో అత్యంత భారీగా దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలే ఉన్నాయి. మాఫియా నేపథ్యంలో ఓ డాన్ చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందని సమాచారం. సైన్స్ ఫిక్షన్ అంశాలు కూడా ఈ కథలో ఉన్నట్టు వినికిడి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతున్నది. ఈ షెడ్యూల్ అనంతరం హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో మరో షెడ్యూల్‌ని దర్శకుడు అట్లీ ప్లాన్ చేశారు. దీనికోసం ఓ భారీ సెట్‌ని కూడా నిర్మిస్తున్నారు. ఈ సెట్‌లోనే ఇంటర్వెల్ బ్యాంగ్‌ని చిత్రీకరిస్తారట. అలాగే, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తీస్తారని తెలిసింది. దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మృణాళ్‌ఠాకూర్, జాన్వీ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సన్ పిక్చర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పాన్‌ఇండియా సినిమాను నిర్మిస్తున్నది.



# స్వరాన్వేషణలో... 50 భాషల్లో 'వారణాసి' విడుదల

తెరపై కనిపించే తారలు వేరు... వాళ్లు పలికే సంభాషణలు పలికేవాళ్లు వేరు. మరి... తెరపై కనిపించే వ్యక్తి హావభావాలకు తగ్గట్టుగా సంభాషణలు పలికే వ్యక్తి కంఠస్వరం ఉండాలి కదా. ప్రస్తుతం రాజమౌళి అలా మ్యాచ్ అయ్యే 'వాయిస్'ల కోసం అన్వేషిస్తున్నారని సమాచారం. మహేశ్‌బాబు హీరోగా తాను తెరకెక్కిస్తున్న 'వారణాసి' కోసమే రాజమౌళి దాదాపు పదిహేను వందల మంది వాయిస్ ఆర్టిస్టలను పరిశీలించి, మ్యాచ్ అయ్యేవారితో డబ్బింగ్ చెప్పించాలని అనుకుంటున్నారట. ఇంతకీ 1500 మంది ఆర్టిస్టలు ఎందుకు అంటే... 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 50 భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని మిగతా భాషల్లోనూ అనువదించి, విడుదల చేస్తారు. సో... పాత్రలకు సరిగ్గా సరి పోయే గొంతులను ఎంపిక చేసి, ఆయా భాషల్లో డబ్బింగ్ చెప్పించాలనుకుంటున్నారట. ఇన్ని వాయిస్‌లంటే ఏఐ ద్వారా కూడా చేయొచ్చు. కానీ, భావోద్వేగాలు సహజంగా ఉండాలంటే మనుషులతోనే మాట్లాడించాలనుకుంటున్నారట. అందుకే 'రియల్ వాయిస్'లను ఎంపిక చేయాలనుకుంటున్నారని భోగట్టా. రాజమౌళి టీమ్ ప్రస్తుతం ఈ ఆడిషన్స్ చేసే పని మీద ఉందని తెలిసింది. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా మొత్తం 120 దేశాల్లో 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314